నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం | అక్టోబర్ 01, 2023 | www.navatelangana.com

గ్యారంటీ పోస్టర్లు ఆవిష్కరణ



నవతెలంగాణ- బాలానగర్

వచ్చే అసెంబ్లీఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ వరాల వర్షం కురిపిస్తోంది. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రధానంగా 6 పథకాలతో ఓటర్లను ఆకట్టుకునేందుకు శనివారం నిర్ణయించింది. బాలానగర్ లో నిర్వహించిన సమావేశంలో6, గ్యారంటీ పోస్టర్ల విడుదల చేశారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సర్వ శక్తులూ ఒడ్డేందుకు ప్రయత్నిస్తోంది. ఓటర్లను ఆకర్షించేందుకు సరికొత్త 6 పథకాల్ని ప్రకటిం చింది.తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు ఆణిము త్యాల్లాంటి పథకాలు ప్రజలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఉపయోగపడుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యస్ తిరుపతి అన్నారు. కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు తెలిపారు.

మల్లికార్జున స్వామి ఆలయ పూజకు విరాళం

నవతెలంగాణ- రాజాపూర్



బాలానగర్ మండలంలోని ఊటుకుంట తండా గ్రామ పంచాయతీలో గల రూప్ల నాయక్ తండాలో శ్రీ శ్రీ మల్లి కార్జున స్వామి ఆలయ పూజ అక్టోబర్ 2వ తేదిన జరగబోయే 15వ వార్షికోత్సవ కార్యక్రమానికి రూ. 5100 విరాళంగా ఊటు కుంట తండా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కాత్రవత్ సంజు నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊటుకుంట తండా కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ఎం పురాందాస్ చౌహన్, వైస్ ప్రెసిడెంట్ ఎం తార్య నాయక్,ప్రధాన కార్యదర్శి కే మోతిలాల్, ఎం రాజు,భాస్కర్,విజయ్‌తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ చర్చా వేదిక..

వాట్సప్ అడ్మిన్‌లకు వార్నింగ్..!?

- అభివృద్ధి జరగలేదు ..జరుగుతుంది
- సోనియమ్మ ఇచ్చింది.. అమరుల మరిచారు
- గుప్త నిధులు తవ్వారు.. కమిషన్లు దండుకున్నారు
- గుండాయిజం సాగదు.. మూడోసారి తప్పదు
- వాడు స్థానికుడా..? వీడు అయితే ఏందంట..
- ఒరేయ్ జాగ్రత్త.. ఏందిరా జాగ్రత్త
- అధికారంలోకి వస్తే రా.. వస్తే చూపిస్తారా
- మెసేజ్ లతో విసుగు పుట్టిస్తున్నారు కదా..



బల్మూరు రాజకీయ చర్చా వేదిక మారింది. ఈ సందర్భంలో వాట్సాప్ గ్రూపు అడ్మిన్ లను పోలీసులు హెచ్చరించారా.. అందుకేనేమో పోటీపడి తిట్టుకునే మెసేజ్లు తక్కువైనాయి అని గ్రూప్లో సభ్యులు కొందరు చర్చించుకుంటూ ఉండగా.. లేదు లేదు ఆయా పార్టీల అసెంబ్లీ స్థాయి నాయకులే పిల్చి మందలి చ్చినట్లుంది అందుకేనేమో ఈమధ్య మెసేజ్‌తో ఫోన్లు నిండా లేదు అని కొందరు అనుకుంటున్నారు. ఏం రాజకీయ వేదిక రా బాబు గ్రూపులో మీకంటే వయసులో పెద్దోళ్ళం కూడా ఉన్నాము చూసి మాట్లాడండిరా అని పెద్దలు మందలి ంచినట్లు ఉంది అందుకేనేమో తగ్గాయి కాబోలు కొందరు అంటుండగా ఏది ఏమైతేనేమి ఫోన్లలో మెసేజ్లతో హ్యాంగ్ అవడం తప్పిందంటున్నారు మరికొందరు. రాజకీయ చర్చ వేదికలో ప్రధానంగా మెసేజ్లు ఎలా సాగుతున్నాయి అనే వివరాలతో ' నవ తెలంగాణ కథనం..

నవతెలంగాణ -బల్మూరు

' త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుంది. డిసెంబర్ నాటికి ఎన్నికలు పూర్తయి ఫలితాలు. అంటూ వాట్సప్ గ్రూపులో జోరుగా ప్రచారం జరుగుతుంది. అధికారికంగా ఎలాంటి సమాచారం లేకుండా సృష్టిస్తున్నారు. రాజకీయ చర్చ వేదికలు అంటూ ఏర్పాటైన వాట్సాప్ గ్రూపులో ఎంతో ఆదర్శవంతంగా రాజకీయ చర్చలు జరగాలని ఆశించిన వారికి అనుకున్నా వారికి నిరాశే మిగిలింది అని చెప్పవచ్చు. చర్చలు కాస్త పక్కదారి పట్టాయి తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకునే స్థాయికి బల్మూరు రాజకీయ చర్చా వేదిక మారింది. ఈ సందర్భంలో వాట్సాప్ గ్రూపు అడ్మిన్ లను పోలీసులు హెచ్చరించారా..అందుకేనేమో పోటీపడి తిట్టుకునే మెసేజ్లు తక్కువైనాయి అని గ్రూప్లో సభ్యులు కొందరు చర్చించుకుంటూ ఉండగా.. లేదు లేదు ఆయా పార్టీల అసెంబ్లీ స్థాయి నాయకులే పీల్చి మందలి చ్చినట్లుంది అందుకేనేమో ఈమధ్య మెసేజ్‌తో ఫోన్లు నిండా లేదు అని కొందరు అనుకుంటున్నారు

కాంగ్రెస్ పార్టీ ఏండ్ల తరబడి పరిపాలన చేసి ఏం లాభం తమ సొంత లాభం చూసుకున్నారు తప్ప.. అందుకే కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం బంద్ చేసింద్రు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక ఇప్పుడు అభివృద్ధి జరుగుతుంది రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ అయింది. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది. దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్.. రజాకార్ల ఏలుబడిలో సైతం కమ్యూనిస్టులతో కలిసి పోరాడి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా భూములు దక్కించుకున్న వారికి కౌలుదారి చట్టం ద్వారా భూములు దక్కించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.. కాంగ్రెస్ హయాంలోని ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం బ్యాంకులు జాతీయకరణ చేయడం ప్రజా సంక్షేమ పథకాలు ప్రారంభించిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ హయాంలోని వాదించడం మానుకో.. అటు వాదిస్తుంటారు. బీజేపీ,బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒకటే బాటాను రాజకీయంగా ప్రకటనలు పడుతున్నట్టు నటిస్తూ ప్రజలను అయోమయం చేస్తున్నారు. గుర్తుపెట్టుకో బాబు.. కాంగ్రెస్ అయినది అంటూ కాదు టిఆర్ఎస్ కాదు బిజెపి అంటూ కాదు అవును అంటూ మెసేజ్లు నింపుతారు. దీంతో గ్రూపులో సభ్యులు విసిగెత్తిపోతున్నారు. గుప్త నిధులు తవ్వుతున్నారు నల్లమలలో ఏ రాజకీయ పార్టీ చేయలేనిది టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక గుప్తనిధులతో జోరుగా పెరిగాయి గుప్తనిధులు కాదు గుంతల ఎమ్మెల్యే అంటూ మెసేజ్ చేయడంతో రెచ్చిపోతూ అవతలి వారు ఇందిరమ్మ ఇండ్లలో కమిషన్లు దండుకున్నారు. మెసేజ్లు పెట్టడం అంటూ వాపోతున్నారు. వాడు స్థానికుడా ఈ ప్రాంతం వాడు కాదు నీ ప్రాంతం మీద అభిమానం లేదు ఈ ప్రాంతంలో ప్రాంతం వారు కాదు ఈసారి ఓడించాలి.. అని ఒకరు పెడితే వాడు వీడు స్థానికుడైతే ఏంది? ఏమైతది అభివృద్ధి ఎంతో అభివృద్ధి జరిగిందని ఇలా పోటీ పోటీగా మెసేజ్లు చూసి తట్టుకోలేక మెసేజ్లను సైతం చదవలేక పోతూ డిలీట్ చేస్తున్నామంటూ వాడుతున్నారు. గ్రూప్ సభ్యులు. మీ నాయకుడిని నేను తిట్టాను రా ఒరేయ్ అని అంటే మీ నాయకుని తిట్టాను రా ఒరేయ్ అని మెసేజ్లు పెట్టుకుంటూ కొందరు టార్గెట్ చేస్తూ మాట్లాడుతూ మిగతా సభ్యులందరినీ డిస్టర్బ్ చేస్తున్నారని వాపోతున్నారు.మళ్లీ అధికారంలోకి వస్తే చూపిస్తారా తడాఖా అంటూ ఒకరంటే వస్తే చూపిస్తాం రాకంటూ చేస్తుంది గ్రూప్ సభ్యులను తప్పుడు సమాచారాలన రెచ్చగొట్టే మెసేజ్లను పంపిస్తూ ఫోన్లు నింపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా పటికి ఈ మధ్యకాలంలో రాజకీయ చర్చా వేదికలో మెసేజీలతో ఫోన్లు నిండడం హ్యాంగ్ అవర్ కావడం తగ్గిందని ఎవరు మందలించారు కానీ మొత్తం మీద తగ్గింది అటూ గ్రూప్ సభ్యులు కొంత ఉపశమనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత గ్రూప్ అడ్మిన్ లు కూడా అలాంటి వారిని డిస్మిస్ చేసి సరైన రాజకీయ చర్చ వేదికను నడపాలని గ్రూప్ సభ్యులు కోరుతున్నారు.





3న ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ముదిరాజుల ఆత్మగౌరవ భవనానికి రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు పురావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ 3 కోట్లు ఇచ్చినందున అక్టోబర్ 3వ తేదీన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు కౌన్సిలర్ కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ముదిరాజ్ మహాసభ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. 1981లో 2.20 గుంటల భూమి అప్పుడే ముదిరాజ్ నాయకులు నర్సింహులు శ్రీనివాస కాలనీ కొనుగోలు చేశారని తెలిపారు. అప్పటినుండి ఆ భవనానికి ముదిరాజుల అభివృద్ధి కోసం ఏ నాయకులు కృషి చేయలేదన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ అడిగిన వెంటనే ఆత్మగౌరభవన నిర్మాణానికి మూడు కోట్లు ఇచ్చారని వారు తెలిపారు. ఆయనకు కృతజ్ఞతలు తెలిపేందుకు నియోజకవర్గంలోని ముదిరాజ్ సోదర సోదరీమణులందరూ భారీ ఎత్తున తరలిరావాలని వారు కోరారు. ఉదయం 10 గంటలకు గడియారం చౌరస్తా నుండి శ్రీనివాస కాలనీ వరకు బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. భవన భూమి పూజ అనంతరం జేజేఆర్ గార్డెన్ లో ఆత్మీయ సమ్మేళనం నికి మంత్రి శ్రీనివాస్ గౌడ్, మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని వారు తెలిపరు. ఈ విలేకరుల సమావేశంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద విజయ్ కుమార్ మాజీ కౌన్సిలర్ కృష్ణ మోహన్ మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న మోదీ

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరిగంటి యాదయ్య



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోడీ కాల రాస్తున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరిగంటి యాదయ్య ఆరోపించారు. శనివారం భూత్పూరు మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ సమావేశము తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యాలయంలో అధ్యక్షత వై శ్రీనివాసులు జిల్లా కమిటీ సమావేశానికి అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కాలంలో పోరాటం చేసి హక్కులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడులుగా విభజించి కార్పొరేట్ యజమానులకు అనుకూలమైన చట్టాలను తీసుకురావడం అన్యాయమని వారు ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ట్రేడ్ యూనియన్ల చట్టాన్ని మారుస్తూ భవిష్యత్తులో ఉద్యోగ భద్రత లేకుండా హయ్యర్ హ్యాండ్ ఫైర్ అనే విధానాన్ని ప్రవేశపెడుతూ ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ అనే విధానాన్ని ద్వారా శాశ్వత ఉద్యోగాలు లేకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కాంట్రాక్టు యాక్ట్ ను మార్చి కార్మికులను ఎప్పుడైనా తొలగించే విధంగా యజమానులక అవకాశం ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం బంగారు తెలంగాణ లో మా ఉద్యోగాలు మా నీరు మా ప్రాజెక్టులు కల్పిస్తామని చెప్పి బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. ఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయలు సబ్సిడీస్తూ సామాన్య ప్రజల పైన భారం మోపుతున్న పన్నులు విధిస్తున్నారన్నారు. సబ్కా సాత్ సబ్కా వికాస నినాదంతో ఎన్నికల్లో గెలిచి అంబానీ అదానిలకు వికాస్ గురించి పాటుపడుతూ అభివృద్ధి అంటే దేశంలో బిలీనియంలు పెరగడం మోడీ పాఠాలు చెప్పడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు సురేష్, నరసింహ టీ నరసింహ, ఆంజనేయులు, వై శ్రీనివాసులు చెన్నయ్య కేశవులు శ్రామిక మహిళ నాయకురాలు భాగ్యలక్ష్మి ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తెలంగాణ అంగన్వాడీ సమ్మె



నవతెలంగాణ- జడ్చర్ల

తెలంగాణ అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయం ముందు కొనసాగుతుంది 20వ రోజులో భాగంగా నేడు పొర్లు దండాలు కార్యక్రమం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య, జిల్లా సీనియర్ నాయకులు భాగీ కృష్ణయ్య మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆరోగ్య భీమా 10 లక్షలు చేయాలని ఉద్యోగ విరమణ వయసు 60 సంవత్సరాలు మాత్రమే ఉండాలన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత టీచర్లకు పది లక్షల రూపాయలు ఆయాలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జడ్చర్ల మాజీ మంత్రి వర్యులు చర్ల కోల లక్ష్మారెడ్డి సమ్మె దగ్గరకు వచ్చి వాళ్ళ సమ్మెను ఉద్దేశించి మాట్లాడినారు. వారు శిశు సంక్షేమ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకెళ్తామని చెప్పడం జరిగింది కార్యక్రమంలో సరోజ, ప్రభావతి, మహేశ్వరి, రాజ్యలక్ష్మి, కవిత, శ్రీదేవి, తిరుపతమ్మ ,మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో ఇండోర్ స్టేడియం

- గుత్తా జ్వాల, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి
- నియోజకవర్గంలో స్టేడియం... ప్రతి గ్రామంలో క్రీడామైదానం
- క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ఇలాంటి ద్వితీయ శ్రేణి నగరాల్లో కూడా ఇంత గొప్పగా అంతర్జాతీయ స్థాయి ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి గుత్తా జ్వాల తెలిపారు. ఎల్బీస్టేడియం కంటే ఇది పెద్దగా ఉందని అన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందింపజేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా ఎక్కువ మంది పిల్లలని క్రీడల వైపు ఆసక్తి చూపించే విధంగా తల్లిదండ్రుల సైతం కృషి చేయాలన్నారు. ప్రపంచ స్థాయిలో మన పిల్లలను క్రీడల వైపు తీసుకువెళ్లేందుకు క్రీడలను ఇంకా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యతో పాటు క్రీడలను సమానంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ కష్టపడి పని చేస్తే క్రీడలలో మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో స్టేడియం, ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు నిర్మించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి అన్నారు. క్రీడల్లో తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రం గా చేసేందుకు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి రవి నాయక్, జిల్లా ఎస్పీ కే .నరసింహ, మున్సిపల్ చైర్మన్ కే.సీ.నర్సింహులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సరస్వతి నగర్ డ్రైనేజీని పరిశీలన



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు సరస్వతి నగర్ డ్రైనేజీని పరిశీలించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్ రెడ్డి. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు సరస్వతి నగర్ డ్రైనేజీని పరిశీలించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి. పట్టణంలోని మూడో వార్డులో డ్రైనేజీ లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ యొక్క మురుగు కాల్వ వల్ల దుర్వాసన వచ్చి దోమలు ఈగలు ఎక్కువ అవ్వడం జరుగుతుందన్నారు. దీనివల్ల కాలనీవాసులు అనారోగ్యానికి కారణం అవుతున్నారు. అలాగే మురుగునీరు పిచ్చి మొక్కలు పెరగడం వల్ల పాముల బెడద ఎక్కువ ఉంది అని కాలనీవాసులు అంటున్నారు. స్ట్రీట్ లైట్లు కూడా పనిచేయడం లేదు అని అంటున్నారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా డ్రైనేజీ నిర్మించాలని తొలగించాలని స్ట్రీట్ లైట్లు వేయించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నిత్యానందం కావరంపేట మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, కార్యకర్తలు కాలనీవాసులు ఉన్నారు

మానవహారం చేస్తూ ఆశాల నిరసన



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గ్రామాలు బస్తీలలో పేదలకు నిత్యం వైద్య సేవలు అందించే ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు. శనివారం టౌన్ కేంద్రంలో ఆశ వర్కర్ల సమ్మె 6వ రోజు సందర్భంగా టిటిడి కళ్యాణ మండపం నుంచి అంతర్జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించి, తెలంగాణ చౌరస్తా మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుగుణ,సాధన, సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ ఈ జిల్లాలో ఆశ వర్కర్లు బడుగు బలహీన వర్గాల గిరిజన ప్రాంతాలకు చెందిన వీళ్లు ఎన్నో సంవత్సరాల నుంచి ఆశా కార్యకర్తలుగా పని చేస్తున్నారన్నారు.. నేటికీ ఫిక్స్ వేతనం చేయకపోవడం వల్ల ఆశ వర్కర్లు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే ఈ కాలంలో టెక్నాలజీ యుగమంటూ చదువు వచ్చి రానటువంటి ఆశ వర్కర్ల పైన టెక్నాలజీ పనులు విపరీతంగా చేయించి పారితోషికంగా పాటు వాటితో సంబంధంలేని అనేక అదనపు పనులు ప్రభుత్వం ఆశలతో చేయిస్తుందన్నారు. ఉత్తరంగ సంస్థలలో పనిచేస్తున్నటువంటి ఏ ఏ ఒక్క ఉద్యోగుడు సమయపాలన పాటించరు కానీ ఆశ వర్కర్లు ఈ తొమ్మిది గంటలకు పిహెచ్సిలో వెళ్లాలని ఆర్డర్లు వేస్తుందన్నారు. కానీ వారికి ఇచ్చే వేతనం చాలీచాలని విధంగా ఇస్తున్నారని ప్రభుత్వం పై మండిపడ్డారు. మంత్రులు ఎమ్మెల్యేలు ఎవడబ్బ సొమ్మని వీరు ఇష్టానుసారంగా జీతాలు పెంచుకుంటున్నారు , కానీ సాధారణమైనటువంటి ఆశా కార్యకర్తల భేతాలపై వేతనాలు పెంచడంలో మీకేంటి ఇబ్బంది అని ప్రశ్నించారు. ఒకపక్క రోజురోజుకు నిత్యవసరదారులు విపరీతంగా పెరిగిపోతున్న వాటికనుగుణంగా ఈరోజు ఫిక్స్ వేతనం కావాలని అడుగుతుంటే ప్రభుత్వము నిమ్మకు నీరెత్తేటట్లుగా వివరించడం సరికాదన్నారు తక్షణమే ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనియెడల మంత్రుల ఎమ్మెల్యేల ఇంటి ముట్టడి నిర్వహించి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు లిఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ ,టౌన్ నాయకులు జి రాజ్ కుమార్ టౌన్, అధ్యక్ష కార్యదర్శులు యాదమ్మ భాగ్య పద్మ ఆశ వర్కర్స్ నాయకురాలు సునీత, లక్ష్మి





,సౌజన్య ,చంద్రలేఖ, నాగలక్ష్మి ,మల్లేశ్వరి తదితరులులి పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆరో రోజుకు చేరింది. ఆశా కార్యకర్తలు ఒక్కొక్క రోజు ఒక్కొక్క విధంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. శనివారం మండల కేంద్రంలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడారు వేతనం 18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆశా కార్యకర్తలతో ప్రభుత్వం అనేక పనులు చేయించుకుంటున్నారని అన్నారు. రకరకాల పనులను అదనంగా చేస్తున్నారని అన్నారు అదనంగా చేస్తున్న పనికి ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని అన్నారు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జడ్చర్ల:తెలంగాణ ఆశ కార్యకర్తల నిరవధిక సమ్మె సీఐటీయూ ఆధ్వర్యంలో కొనసాగుతుంది స్థానిక జడ్చర్ల డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టిసత్తయ్య, సిఐటీయూ సీనియర్ నాయకులు, భాగి కృష్ణయ్య,మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు చేయాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అధికారుల వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు శివ లీల, నర్సమ్మ, జయలక్ష్మి, సుగుణ, శ్రీదేవి, లలిత ,సాజిదా ,మయూరి, సునీత ,ప్రభావతి, ప్రేమలత, షబానా బేగం, జ్యోత్స్న, ప్రమీల, పాల్గొన్నారు.

ఐటిఐ కోర్సులను ప్రవేశాలకు వాక్ ఇన్ అడ్మిషన్స్

నవతెలంగాణ -వనపర్తి

2023 విద్యాసంవత్సరానికి సంబంధించి వాకింగ్ ఇంటర్వ్యూలలో ఇప్పటి వరకు ఖాళీగా ఉన్న సీట్ల బరిచి కోసం అభ్యర్థుల నుంచి ఆన్లైన్లో దరఖాస్తుల ఆహ్వానించినట్లు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ బక్కన్న శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్ ఒకటో తేదీ నుంచి ఎనిమిదవ తేదీ వరకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు హెూటల్ ఆన్లైన్ అప్లికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వనపర్తి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ కళాశాలలో 9వ తేదీన వాక్ఇం ఇన్ అడ్మిషన్స్ నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థులు ఏదైనా ఒక ప్రభుత్వ లేదా ప్రైవేట్ పాఠశాల కళాశాలకు కేటాయించిన తేదీల్లో ఉదయం 11 గంటల లోపు మాత్రమే అడ్మిషన్స్ స్వీకరించబడతాయని తెలిపారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఆన్లైన్ అప్లికేషన్ ప్రింటెడ్ కాపీలతోపాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్ల రెండు ఫోటోలు తీసుకొని అడ్మిషన్స్ కు హాజరు కావాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9 8 4 9 6 4 3932 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

బాలికలు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



వనపర్తి : ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న బాలికలు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. శనివారం ఉదయం గోపాల్పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు, మరుగుదొడ్లను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ బిసి వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ముఖ్యంగా బాలికలు చదువు పై ప్రత్యేక దృష్టి పెట్టి చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడేలా అవగాహన కల్పించారు. మానసిక ఒత్తిళ్లను అధిగమించేందుకు తగిన వ్యాయామం, ధ్యానం చేయాలని సూచించారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వసతి గృహ సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రభుత్వ బిసి వసతి గృహాలలో 100 శాతం మెరుగైన ఫలితాలు రావాలని, అందుకు విద్యార్థులు కూడా కృషి పట్టుదలతో చదివి జిల్లాలోనే ప్రభుత్వ వసతి గృహల విద్యార్థిని, విద్యార్థులు ముందుండాలని అన్నారు. 100 శాతం మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు సొంతంగా బహుమతులు అందజేస్తానని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యం తెలుసుకునేందుకు సబ్జెక్టుల వారిగా పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అంతకుముందు విద్యార్థుల చేత ప్రార్థన చేయించి వారికి వండిన ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. విద్యార్థులకు మెనూ ప్రకారంగా రుచికరమైన నాణ్యమైన వేడి భోజనం అందించాలని వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలిని వసతి గృహ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని అన్నారు. ఆయన వెంట వసతి గృహ సంక్షేమ అధికారి ఎమ్. జీవిత, వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గర్జనకు బయలుదేరిన వనపర్తి ఆర్యవైశ్యులు

నవ తెలంగాణ -వనపర్తి రూరల్

హైదరాబాదులో జరిగే వైశ్య మహా గర్జనకు వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో బయలుదేరారు ఈ బహిరంగ సభకు ముఖ్య నేతలు హాజరవుతారని ఈ సభలో ఆర్యవైశ్యుల సంబంధించిన విధివిధానాలను మాట్లాడడం జరుగుతుందని వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కల్వ రాజయ్య తెలిపారు ఈ గర్జనకు వనపర్తి నుండి బయలుదేరిన వారు ప్రధాన కార్యదర్శి దా చా లక్ష్మీనారాయణ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు రాముని నీలేష్ పట్టణ అధ్యక్షులు ఆకుతోట దేవరాజ్ శ్రీవాసవి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు వై వెంకటేష్ వజ్రాల సాయిబాబా సి పండరయ్య యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్ అన్ని మండలాల అధ్యక్షులు ఆర్య వైశ్యులు

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

వనపర్తి : రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వాన్ని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులు 2018 సంవత్సరంలో తీసుకున్న క్రాఫ్ లోన్ రుణాలను లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి గతంలో కొందరు రైతులకు 25000, 50000 వరకు మాఫీ అయినా ఆగస్టు నెలలో లక్ష రూపాయల వరకు మాఫీకి సంబంధించిన బడ్జెట్ విడుదల చేస్తూ సెప్టెంబర్ 2 తేదీ వరకు మాఫీచేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి చెప్పారని పేర్కొన్నారు. కానీ నేటి వరకు చాలామంది రైతులకు రుణమాఫీ కాక ఇక అయితదో కాదో అని ఆలోచనలో రైతులు ఉన్నారన్నారు. ఇప్పటికైనా 2018 సంవత్సరంలోపు అప్పు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు.

ప్రైవేటు కాలేజీలో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్

హైదరాబాద్లోని కూకట్పల్లి దగ్గర గల కె బి హెచ్ పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర గల ప్రైవేట్ కాలేజీలో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ కాలేజీలో చదువు తున్నటువంటి డిగ్రీ ఇంటర్ ఒకేషనల్ పారామెడికల్ కోర్స్ ఐటిఐ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓబీసీ వెనుకబడిన పేద విద్యార్థుల కోసం 2021 22 23 విద్యా సంవత్సరానికి గాను పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ డబ్బులు నేరుగా విద్యార్థుల బ్యాంకు అకౌంట్లో వేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు మున్సిపల్ ఐటి శాఖ మంత్రి కే తారక రామారావు విద్యాశాఖ మంత్రి సబిత సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వివిధ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ అధికారులు దీనిపై చొరవ తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు

అమరవీరుల త్యాగాలకు గుర్తుగా మెరా మిట్టి మేరా దేశ్.



నవతెలంగాణ -పెద్దమందడి

వనపర్తి జిల్లాలోని కొత్తకోట, వనపర్తి, మదనాపురం, పెద్దమందడి మండలాల్లో శనివారం వనపర్తి హెడ్ పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగాలకు గుర్తుగా మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులతో, ఆర్మీ జవాన్ల కుటుంబ సభ్యులతో మట్టిక నమన్ విరోన్ కా వందన్, అమృత కలశ యాత్ర మదనాపురం మండలంలోని దంతనూరు, కొత్తకోట మండలంలోని రాయినిపేట, అమడబాకుల, వనపర్తి మండలంలోని రాజాపేట, చిట్యాల, చీమలగుంటపల్లి, పెద్దమందడి మండలంలోని పామిరామిరెడ్డిపల్లి గ్రామలలో తపాలా శాఖ ఉద్యోగులు మల్లేష్, రామ్ రెడ్డి ఆధ్వర్యంలో అమృత కలశ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల తపాలా శాఖ ఉద్యోగులు శ్రీనివాస్, రామకృష్ణ, రమేష్, వెంకటయ్య, చైతన్య, చెన్నయ్య, సురేష్, ప్రజా ప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నారు.

మినీ వాటర్ ట్యాంకు ఏర్పాటు

నవతెలంగాణ -మదనాపురం

వరి కొనుగోలు కేంద్రం దగ్గర ప్రజలకు నీటి దాహన్ని తీర్చేందుకు మినీ వాటర్ ట్యాంకును ఏర్పాటు చేస్తున్నట్లు జడ్పిటీసి మహానంది కృష్ణయ్య యాదవ్ తెలిపారు.మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో శనివారం జడ్పీ నిధులు రెండు లక్షల రూపాయలతో వాటర్ ట్యాంకు ఏర్పాటుకు కృష్ణయ్య యాదవ్ భూమిపూజ చేసి పనులను ప్రారంబించారు.దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రజల అవసరతను తీర్చేందుకు కృషి అయినట్లు ఆయన వెల్లడించారు.కార్యక్రమంలో ఎంపిటిసి కావలి రాములు,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు శాంత మూర్తి,నాయకులు కరగఢ్ల మల్లేష్, లక్ష్మన్న,బోయిని శ్రీను,బ్రహ్మయ్య,మక్బుల్, అశోక్,నరసింహ గౌడ్,ఐకెపి శ్రీను,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన

ఆత్మకురు : అమరచింత పట్టణంలో శనివారం తిప్పడంపల్లి పిహెచ్సి, వైద్యశాఖ వారి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేనిచో వివిధ జ్వరాల బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురి అయితే వైద్యశాలలో చికిత్స పొందాలని సూచించారు. ఈ సందర్భంగా జ్వరాలతో బాధపడే వారి కుటుంబాలను సందర్శించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ జి ,సూపర్వైజర్ సురేందర్ గౌడ్, హెల్త్ అసిస్టెంట్ గంధం రాజు, శ్రీనివాసులు ,విజయ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కేసిఆర్ వల్లే సాధ్యం : ఎమ్మెల్యే



నవతెలంగాణ మదనాపురం

డెబ్బై సంవత్సరాలుగా ఆయా ప్రభుత్వాల్లో అమలుకాని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ వల్లే ప్రజలకు పథకాలు అమలవుతున్నాయని దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో మదనాపురం లబ్దిదారులు 136 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పట్టాలను అందజేశారు.అదేవిదంగా ఆయా గ్రామాల్లోని ప్రజలకు కళ్యాణలక్ష్మి చెక్కులు,గృహలక్ష్మి,పింఛన్ల ప్రొసీడింగులను పంపిణి చేశారు.ఈ నెల నాలుగవ తేదీన మంత్రి హరీష్ రావ్ చేతుల మీదుగా మదనాపురం డబుల్ బెడ్రూం ఇండ్లు ప్రారంభం కానున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ,జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్,మార్కెట్ ఛైర్మెన్ శ్రావణ్ రెడ్డి, తహాశీల్దార్ అబ్రహం లింకన్,జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు యాదగిరి,మాజీ అధ్యక్షులు వడ్డే రాములు,సర్పంచులు రామ్ నారాయణ,కురుమూర్తి,శివశంకర్, శ్రావణి, సీనియర్ నాయకులు గోపి స్వామి, నాగన్న యాదవ్,వాసిరెడ్డి,చాంద్ పాషా, రాజ్ కుమార్,బాలకృష్ణ,వెంకట్ స్వామి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి '





వనపర్తి : అంగన్వాడీల సమ్మె పట్ల మంత్రి సత్యవతి రాథోడ్ అసత్య ప్రచారాలు మానుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో చేపట్టిన అంగన్వాడీల సమ్మె శనివారానికి 20 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీల సమ్మె 20 రోజులకు చేరుకుంది. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె పట్ల తెలంగాణ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని.. దేశంలోకెల్లా అతి ఎక్కువ వేతనం తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని.. అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ జిల్లా ఉపాధ్యక్షులు కవిత, నాయకులు భాగ్య, అరుణ, సుమతి, అనసూయమ్మ, విజయ పాల్గొన్నారు.

వీపనగండ్ల : అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో మండల సర్వసభ్య సమావేశానికి విచ్చేస్తున్న కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బాల గౌడ్ మాట్లాడుతూ అనేక దఫాలుగా అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ప్రజాప్రతి నిధులకు విన్నవించడం జరిగిందని వీరి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని సూచి ంచారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఆశన్న, అంగన్వాడి కార్యకర్తలు సుగుణ బాయ్, కమల ,రాధా, మాధవి, పారిజాతం, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయం ముందు శనివారం ఆశా కార్యకర్తలు తమ డిమాండ్లు పరిష్కరానికై సమ్మెలో భాగంగా బొడ్డెమ్మలు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శ్రీహరి మాట్లాడుతూ ..ఆశ కార్యకర్తలకు 18000 ఇతర ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని , గ్రాడ్యుటి చెల్లించాలని ,32 రకాల నమోదు రిజిస్టర్లు ఇవ్వాలని, పిఎఫ్ సదుపాయం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు సత్యమ్మ, రేణుక ,మౌనిక, శ్యామల, నవనీత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మదనాపురం/కొత్తకోట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ తెలిపారు.కొత్తకోట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం దగ్గర శనివారం నాడు సమ్మే చేపట్టిన వారిని ఉద్దేశించి మాట్లాడారు.ఆశాలకు 18000 జీతాన్ని పెంచి సమస్యలను పరిష్కరించాలని వెల్లడించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

పాన్గల్ : పాన్గల్ మండల కేంద్రంలో శనివారం అంగన్వాడీ ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మె 20 వ రోజుకు చేరుకోవడం జరిగింది, నల్ల చీరలు ధరించి నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా అంగన్వాడి ఉద్యోగుల. హెల్పర్ యూనియన్ మండల నాయకురాలు శారద మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారు, 45 సంవత్సరాలకు పైగా గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలు ఇతర ప్రజలందరికీ సేవలు అందిస్తున్నారు. అంగన్వాడి పనితో పాటు ప్రభుత్వం చెప్పే ఇతర పనులు సర్వేలు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవిస్తున్నారు, చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులకు ప్రభుత్వం ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించక పోవడం అన్యాయం అన్నారు, ఒకవైపు పనిభారం అనేక రేట్లు పెరిగింది. మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి, ఈ పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు న్నాం, కార్యక్రమంలో, అంగన్వాడి ఉద్యోగ సంఘం నాయకులు అలివేల, సరళ దేవి,మా దేవి. అనురాధ, అమృత, కల్పనా, తిరుపతమ్మ ,బుజ్జమ్మ ,చిన్నమ్మ రత్నమ్మ, లక్ష్మీకాంత, కృష్ణవేణి, తిరుపతమ్మ, మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు

చిన్నంబావి : చిన్నంబావిమండల కేంద్రంలో అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్నటువంటి నిరవధిక సమ్మెకు %దీస్రా% పార్టీ మండల అధ్యక్షుడు బొల్లి కురుమయ్య అధ్యక్షతన సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా %దీస్రా% పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ కొల్లాపూర్అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జ్ గగనం శేఖరయ్య మాట్లాడుతూ గత20 రోజుల నుండి అంగన్వాడి టీచర్లు సమ్మె చేస్తుంటే వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయకపోవడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చెయ్యలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడి టీచర్లకు 10.లక్షలు ఆయాలకు 5 లక్షలు ఇవ్వాలని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కోశాధికారి కేశపాగ వెంకటేష్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లను కాంట్రాక్టు బేసిక్ రద్దు చేసి పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడి ఉద్యోగులు రిటైర్మెంట్ కోరితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు కల్పించాలి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలన్నారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పరమల ప్రకాష్ ఉమ్మడిమండల ఇంచార్జ్ సుధాకర్. ఉపాధ్యక్షుడు భాను. బివిఎఫ్ కన్వీనర్ సాయికుమార్. విధాత. గోవిందు. తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయం ముందు తమ డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మెలో భాగంగా శనివారం 20 రోజులకు చేరింది. ఈ సందర్భంగా వారు బొడ్డెమ్మలు వేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది నాయకులు మాట్లాడుతూ.. అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది సంధ్యారాణి ,విజయలక్ష్మి, మాధవి ,ఖాజియ, సారమ్మ రాణి, కృష్ణవేణి, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ,ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ తెలిపారు.మదనాపురం మండల కేంద్రంలో శనివారం నాడు సమ్మే చేపట్టిన వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.అంగన్వాడీలకు 26000వేతనాన్ని పెంచి,రిటైర్మెంట్ బెనిఫిట్స్ పది లక్షలు,ఆయాలకు ఐదు లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు..కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శారద,ఆయా గ్రామాల అంగన్ వాడీ,ఆశా కార్యకర్తలు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

మనోహరంతో ఆశ వర్కర్ల నిరసన



నవ తెలంగాణ - వనపర్తి

తమ సమస్యలను పరిష్కారం చేయాలని శనివారం మానవహారం నిర్వహించి ఆశ వర్కర్లు నిరసన తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల నాయకులు మాట్లాడుతూ సమ్మె డిమాండ్లను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె సునీత మండిపడ్డారు. ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని, కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పారితోషకాలు కాకుండా కనీస వేతనాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం సమ్మెను కొనసాగిస్తున్నామని వారు స్పష్టం చేశారు. సమ్మె డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ నాయకులు శ్యామల, చిట్టెమ్మ, హైమావతి, వినీల, భాగ్య, సునీత, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, నాయకులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన భారీ బహిరంగ సభ

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించినటువంటి భారీ బహిరంగ సభ విజయవంతమైందని బిఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం తెలంగాణలోనే ఒక ఐకాన్ గా నిలపడానికి కృషి చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నియోజకవర్గ చరిత్రలో ఏకకాలంలో మొదటిసారి వనపర్తి నియోజకవర్గం లో 700 కోట్లతో ఒకేరోజు రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభం చేయడంతో వనపర్తి దశ దిశా మారుతుందని ఆయన అన్నారు. ఆయిల్ ఫామ్ మిషన్ భగీరథ తాగునీటి పథకం రాజపేట దగ్గర గల డబుల్ బెడ్ రూమ్ ఉర్దూగర్ షాది ఖానా ప్రొఫెసర్ జయశంకర్ గార్డెన్ ప్రారంభోత్సవం చేశారని తెలిపారు. డైనింగ్ హాల్ అనుబంధ భవనం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దగ్గర భూసార పరీక్షల ప్రయోగాల ప్రారంభోత్సవం రైతు వేదిక నాగవరం దగ్గర బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాల నాగవరం సిగ్రేషన్ షెడ్ ప్రారంభోత్సవం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో అధునాతన దహన వాటిక ప్రారంభోత్సవం చేశారు. జంతు సంరక్షణ యూనిట్ ప్రారంభోత్సవం కేటీఆర్ పాలిటెక్నిక్ కళాశాల పునర్నిర్మాణం పనులకు శంకుస్థాపన బాలుర బాలికల వసతి గృహాలకు శంకుస్థాపన అంతర్గత రోడ్లు, డ్రైన్స్, గ్రంథాలయం సురవరం సాహితీ కళావేదిక నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం పెబ్బేర్ రోడ్డు బైపాస్ రోడ్డు పీర్లగుట్ట దగ్గర డబల్ బెడ్ రూమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర బాలికల జేఎన్టీయూ హాస్టల్ శంకుస్థాపన కార్యక్రమాలలో కేటీఆర్ ప్రారంభోత్సవం చేశారని తెలిపారు. ఏ నాయకుడు కూడా చేయనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఆయన అన్నారు

పంట రుణమాఫీ పై వివరాలు స్పష్టత లేవు

- వ్యవసాయ అధికారులు నిలదీసిన సభ్యులు



వీపనగండ్ల : మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న రైతులకు ఎంతమందికి పంట రుణమాఫీ అయిందని, రైతుల కేసీసీ నెంబర్లు సరిగా లేక ఎంతమంది రుణమాఫీ డబ్బులు తిరిగి వెళ్ళాయని వాటి వివరాలు తెలియజేయడం లేదని మండల సర్వ సభ్య సమావేశంలో వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్ గౌడ్ ను నిలదీశారు ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రోజు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కమలేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది పంట రుణమాఫీ ఐఒబి బ్యాంక్ పరిధిలో రుణాల మాఫీ సరిగా ఆకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారన్నారు గురవు తూ అన్నారు. కొంతమంది రుణాలు సక్రమంగా సక్రమంగా చెల్లించిన వారికి వారికి మాఫీలో పేర్లు రాలేదని, లిస్టులో కొంతమంది రైతులు లిస్టులో మాఫీ అయినట్లు వచ్చిన వారికి బ్యాంకులో డబ్బులు జమ కావడం లేదు అన్నారు వీటి వివరాలు బ్యాంకు మేనేజర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టత ఇవ్వడం లేదని, రైతులకు సరిగా అవగాహన కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు, కొర్లకుంట సర్పంచ్ నారాయణ మాట్లాడుతూ పెంట్లవెల్లి బ్యాంకులో రైతులు పంట రుణమాఫీ అయిందో లేదో తెలుసుకోవడానికి బ్యాంకు మేనేజర్ ని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ రైతులను బయటికి వెళ్ళమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని సభలో విన్నవించారు. ఎంపీపీ కమలేశ్వరరావ్ ఫోన్లో ఐఒబి బ్యాంకు మేనేజర్ ను సంప్రదించగా కొంతమంది రైతులు డబల్ ఖాతా ఉండడంవల్ల , ఆధార్ కార్డు, కేసిసి నెంబర్లు, సరిగా లేకపోవడం వల్ల జరగడం జరుగుతుందని అందరికీ రుణమాఫీ అవుతుందని రైతుల ఆందోళన పడాల్సిందే లేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా వేడుకలకు ఖర్చు చేసిన నిధులు చెల్లించడం లేదని సంగి నేను పల్లి గ్రామ సర్పంచ్ మౌలాలి సభ దృష్టికి తీసుకురాగా ఎంపీపీ మాట్లాడుతూ జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు ఉపాధి హామీ పథకంలో మొక్కల పర్యవేక్షణకు, వాచరు మేన్లను నియమించడం జరిగిందని పనిచేసే వారి వంద రోజులు పూర్తయ్యాయని మొక్కలు నీళ్ల పట్టడానికి ఎవరు రావడంలేదని వాటి మెయింటెనెన్స్ ఎలా చేపట్టాలని సభ దిష్టికి పలు సర్పంచులు తీసుకొచ్చారు. వంద రోజులు పూర్తయిన వారికి పని కల్పించే వీల్లేదని ఏపీఎం శేఖర్ గౌడ్ వివరించారు 2023 ,24 ఆర్థిక సంవత్సరానికి అక్టోబర్లో గ్రామసభలు నిర్వహించి ఏ పనులు చేపట్టాలో తీర్మానాలు చేయాల్సి ఉందని అ దిశగా ప్రజాప్రతినిధుల కృషి చేయాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల మందులు ఇవ్వడం లేదని కల్వరాల గ్రామ సర్పంచ్, రఘునాథ్ రెడ్డి సభ దిష్టికి తీసుకురాగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షులు మల్లయ్య యాదవ్, ఎంపీడీవో కథలప్ప విద్యుత్ ఏ ఈ, రాథోడ్, ఏపీఎం బిచ్చన్న, ఉద్యాన శాఖ అధికారి కృష్ణ, ఎంపీటీసీలు, భాస్కర్ రెడ్డి , రాము సర్పంచులు మౌలాలి, రామేశ్వరరావు, నరసింహారెడ్డి ,అంజయ్య నాయక్ జయసుధ ,,పద్మ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంపులో పడి ఏడేళ్ల బాలుడు మృతి

-పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని గోవిందహళ్లి గ్రామానికి చెందిన గౌనికాడి రాజు కుమారుడు గౌనికాడి గట్టు 7సంవత్సరాల బాలుడు శనివారం నాడు ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందాడు.విషయం తెలుసుకున్న జడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు శనివారం నాడు కుటుంబాన్ని పరామర్శించారు.బాలుడి భౌతిక కాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు.ఉన్న ఒక్క కొడుకు లేడని కన్నీరుమున్నీరు అవుతున్న కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు.వీరి వెంట సర్పంచ్ శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,రవికుమార్,మనోజ్ కుమార్, వెంకట్ స్వామి,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రమేష్, విష్ణు,కృష్ణ యాదవ్,కరుణాకర్ తదితరులున్నారు.

మృతురాలు కుటుంబానికి ఎంపీపీ మెగా రెడ్డి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణంలో పీర్ల గుట్ట 8వ వార్డుకు చెందిన జయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దమందడి ఎంపీపీ మెగా రెడ్డి మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

108 మంది దంపతులచే శివపార్వతుల కళ్యాణం

నవ తెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి పట్టణంలో పాతకోటలో వీర భద్ర సమేత శివ కేశవ ఆలయంలో శనివారం 108 దంపతులచే పీఠాధిపతులు శ్రీచరణ్ స్వామి ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం జరపడం జరిగిందని ఆలయ చైర్మన్ పూరి సురేష్ శెట్టి ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం భక్తులకు అన్నదానం చేయడం జరిగిందని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు సాయి యాదవ్ ఈశ్వరమ్మ కొండమ్మ బుచ్చమ్మ పూరి చంద్రకళ జిల్లా ఆర్యవైశ్య సంఘం వాణిజ్య సెల్ ఉపాధ్యక్షులు భీమ ప్రభాకర్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

తేజస్వి హంతకులను కఠినంగా శిక్షించాలి

నవ తెలంగాణ- వనపర్తి

నిజామాబాద్ జిల్లా జక్రాన్పల్లి దళిత యువతి గణపురం తేజస్వి(21),తన ప్రేమను నిరాకరించిందని కొట్టి చంపిన అదే గ్రామానికి చెందిన సొహోద్దిన్ అలియాస్ ఇమ్రాన్, అతనికి సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి జిల్లా అధ్యక్షురాలు, కేతేపల్లి మాజీ సర్పంచ్ పి. కళావతమ్మ డిమాండ్ చేశారు. ప్రేమోన్మాది ఆవేశంతో సెప్టెంబర్ 24న విచక్షణారహితంగా చేసిన దాడిలో గాయపడగా జిల్లా ఆస్పత్రిలో వైద్యం పొందుతూ అక్టోబర్ 29న మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు బాలికలకు రాష్ట్రంలో రక్షణ కరవైందని తేజస్విని హత్యను ఖండించారు. హత్య చేసిన ఇమ్రాన్ ను ఉరితీయాలని, సహకరించిన వారికి పోలీసులు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. దళిత యువతి తేజస్వి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని, దళితులపై దాడులను అరికట్టాలని కోరారు.

మధ్యాహ్నం భోజన కార్మికుల ధర్నా

నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యల సాధన కోసం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు అనుబంధ సంస్థగా ఉన్న మధ్యాహ్న కార్మికుల సంఘం నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ.. గత కొన్ని నెలల నుండి మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంబడే చెల్లించాలని, అదేవిధంగా మార్కెట్ ధరలను అనుగుణంగా గుడ్డు ధర పెంచాలని ,అలాగే కనీసం వేతనాలు పెంచిన వేతనాలు అమలు చేయాలని , పలుటి మళ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల అభివృద్ధి అధికారి భాస్కర్ సింగర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ మధ్యాహ్న కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
నాగర్ కర్నూల్
ఆదివారం అక్టోబర్ 01, 2023 www.navatelangana.com

ఓటింగ్ యంత్రం పనితీరును పరిశీలన

నవతెలంగాణ-కందనూలు



నాగర్‌కర్నూల్ సమీకృత కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఈవీఎం యంత్రాల అవగాహన కేంద్రంలో శనివారం అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ సందర్శించి, ఈవీఎం యంత్రంతో ఓటును వినియోగించి ఓటింగ్ యంత్రం పనితీరును పరిశీలించారు. అనంతరం రిజిస్టర్లు తన పేరును నమోదు చేశారు.

వట్టెం మహేష్‌కు కూచుకుల్ల రాజేష్ రెడ్డి పరామార్శ



బిజినేపల్లి : మండలంలోని గుడ్లనర్వ గ్రామంలో గత వారం రోజుల కిందట నవ తెలంగాణ విలేకరి వట్టెం మహేష్ బైక్‌పై నుండి క్రింద పడ్డారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి అతని పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చి వైద్యం నిమిత్తం ఖర్చులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ వెంకటస్వామి, గుడ్లనర్వ గ్రామ మాజీ సర్పంచ్ దేవరకొండ రామచందర్, కారకొండ మాజీ సర్పంచ్ మిద్దె బాలరాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు లేట్ల బాలస్వామి, అతినారపు సంజీవ లక్ష్మి, కాంతారావు, పద్మ శీను, భీమ్లా నాయక్, గొల్ల పర్వతాలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

తెలకపల్లి : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని అదేవిధంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించుకోవాలని పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయ రావేప్ విద్యార్థులు అన్నారు. శనివారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాల్లో భాగంగా మండల పరిధిలోని రాకొండ గ్రామంలో పరిసరాలను గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి శుభ్రం చేస్తూ గ్రామస్తులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించి ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్రవంతి, నరేందర్ గౌడ్, వ్యవసాయ విద్యార్థినిలు బి.శివ, శ్రావణి, అమృత, సుమాంజలి, నాగహర్ష, నర్మద పాటిల్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ పోటీలకు నాగర్‌కర్నూల్ విద్యార్థుల ఎంపిక

కందనూలు : స్థానిక జాతీయోన్నత పాఠశాల నాగర్‌కర్నూల్ నందు నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ పోటీలు శనివారం నిర్వహించారు. మండలస్థాయిలో ఎంపికైన జట్లు పాల్గొన్నాయని, ఆహార భద్రత అనే అంశంపై ప్రదర్శన ఇచ్చిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ జట్టు మొదటి స్థానంలో నిలిచిందని, సమాజంలో మూఢనమ్మకాలు అనే అంశంపై ప్రదర్శన ఇచ్చిన కేజీబీవీ కోడేరు రెండవ స్థానంలో నిలిచిందని డీఎస్ఓ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు అక్టోబర్ చివరి వారంలో నిర్వహిస్తారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు చరవాణి ద్వారా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, న్యాయ నిర్ణేతలు చాంద్‌పాషా, మురళీధర్ రావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యమ నాయకునికి నివాళి

పదర : తెలంగాణ ఉద్యమ నాయకునికి పదర మండల బీఆర్ఎస్ నాయకులు నివాళి అర్పించారు. మండల కేంద్రంలోని ఉద్యమ నాయకుడు ఎడమ తిరుపతయ్య యాదవ్ మొదటి వర్ధంతి సందర్భంగా శనివారం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు రోగులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జగపతి యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాసులు, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ యాదవ్, ఎంపిటిసిలు సునీత శ్రీను, ఎల్లమ్మ శ్రీను, బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి సోమిడి మహేష్, వార్డు మెంబర్ అజయ్ యాదవ్, ఉమామహేశ్వరం డైరెక్టర్ జబ్బు పెద్దిరాజు యాదవ్, నాయకులు లింగం, జిటి యాదవ్, మల్లేష్, చింటూ, వెంకటయ్య, డాక్టర్ గౌతమ్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

కోడేరు : మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో సర్పంచ్ వెంకటస్వామి గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామానికి నూతన గ్రామపంచాయతీ ఉండాలనే ఆకాంక్షతో గ్రామపంచాయతీ భవనాలను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.జగన్‌మోహన్ రెడ్డి, మిద్దెల కృష్ణ, వీరపాగ శివకుమార్ ఉన్నారు.

బాధితుని మాజీమంత్రి జూపల్లి పరామర్శ

పెద్దకొత్తపల్లి : మండలపరిధిలోని చంద్రబండ తండా గ్రామానికి చెందిన లికేతావత్ శంకర్ నాయక్ కుమారుడు కేతావత్ సీతారాం నాయక్ ప్రమాదవశాత్తు హైదరాబాదులోని ప్రగతినగర్‌లో నిర్మాణంలో ఉన్న భవనం నాలుగోవ అంతస్తు నుండి పడి ప్రాణాపాయ స్థితిలో నిమ్స్‌లో చికిత్స పొందుతూన్నారు. విషయం తెలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు నిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న కేతావత్ సీతారాం నాయక్‌ను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు కేతావత్ శంకర్ నాయక్, ఇంద్రకంటి వెంకటేష్, హేమ్లా నాయక్, నరసింహ నాయక్ పాల్గొన్నారు.

గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

ఊరుకొండ : ఊరుకొండ పేట గ్రామపంచాయతీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని సర్పంచ్ దండోత్కర్ అనితనాగోజీ అన్నారు. శనివారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపేట గ్రామంలో అమీనోద్దీన్ వలియ దర్గా అభివృద్ధి పనులను సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రేపాని శ్రీనివాసులు, అజహర్, అంజన్ రెడ్డి, మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన మాజీ మంత్రి

కల్వకుర్తి : మాజీ మంత్రి చిత్తరం దాస్ అధికార పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డితో పాటు, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కేఎల్ఐ రైతు జేఏసీ చైర్మన్ బండెల రామచంద్రారెడ్డి తదితర నాయకులు బీజేపీలో చేరారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, బీజేపీ నేత తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

కన్నీటి పర్యంతమైన బాలాజీ సింగ్

కల్వకుర్తి టౌన్ : ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదులోని ఆదిభట్లలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ కన్నీటి పర్యంతమయ్యారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలకపాత్ర పోషించిన నాకు పార్టీ అధిష్టానం తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ మార్పు విషయంలో కార్యకర్తల అభిప్రాయం మేరకు నడుచుకుంటానని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రాజకీయంగా ఎదగకుండా అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్ నా విషయంలో ఎందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటూ కన్నీటిపర్యంతమయ్యారు. విదేశాలలో స్థిరపడి వ్యాపారం చేసుకునే నేను తెలంగాణ ఉద్యమం కోసం స్వరాష్ట్రానికి వచ్చి ఆస్తులు సైతం తెలంగాణ ఉద్యమంలో పోగొట్టుకున్నానని ఆయన గుర్తు చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనుకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు. సమావేశంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

తెలకపల్లి : తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో మత్స్యకారుల అభివృద్ధికి పెద్దపీట వేసిందని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. శనివారం మండలంలోని చెరువులో ప్రభుత్వం నుంచి మంజూరు చేసిన 1లక్ష 45వేల చేప పిల్లలు ఎంపీపీ చెరువులలో విడుదల చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచి ఆర్.కృష్ణయ్య, ఎంపిటిసిలు ఆర్.రమేష్, లక్ష్మమ్మ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బొమ్మసాని సత్యనారాయణ, మత్స్యశాఖ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఫిషర్ మెన్ వెంకటేష్ మాజీ ఎంపీపీ బొమ్మసాని నరసింహ, మాజీ ఉపసర్పంచ్ బాలగౌడ్, భాషమోని రాములు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలోని సింగోటం చెరువులో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 8లక్షల చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : పట్టణ పరిధిలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చెరువులలో ఏడవ వార్డు కౌన్సిలర్ బారిగెల రాముడు సంఘం సభ్యులు శనివారం భూర్గా మానుకుంట తేట్టకుట చేప పిల్లలను విడిచారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఉరి సుధాకర్, ఉపాధ్యక్షులు పిట్టల సుధాకర్, మాజీ అధ్యక్షులు నక్క బిచ్చన్న, డైరెక్టర్లు రెడ్డిగారి బాలచంద్రుడు, మత్స్యకారులు జలకం నరసింహ, బిచ్చన్న, పెబ్బేటి చిన్న కురుమయ్య, పెబ్బేటి ఎల్లయ్య, విజయ్ కుమార్, మత్స్యకారులు పాల్గొన్నారు.

ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవాలి



బిజినేపల్లి : మండలంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీజీకి నివాళ లుగా ప్రధాని మోడీ పిలుపు మేరకు బిజినపల్లి మండలం పాలెం శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో అధికారులు సి.నాగరాజు, కె.రామకృష్ణ పర్యవేక్షణలో 17 రోజులుగా విద్యార్థులు స్వచ్ఛత హి సేవా-2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ముగింపు కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను, అనవసరపు వ్యర్థాలను తొలగించి కళాశాల పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ విద్యారాణి, అధ్యాపకులు సుష్మ, శివ, స్వప్న, రవికుమార్, మనోజ్ కుమార్, హమీద్, యాదగిరి, మహేశ్వర్ జి, అధ్యాపకేతర బృందం కుర్మయ్య, గణేష్, నాగేష్, ఐఈసీ కన్సల్టెంట్ ఊషన్న, ఎంఐఎస్ కన్సల్టెంట్ ఫరూక్ షరీఫ్, పంచాయతీ సెక్రెటరీ చిన్న బీరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ సీతారామారావు
- నష్ట పరిహారం అందించుటకు చట్టం రక్షణ

నవతెలంగాణ-కందనూలు



ఎస్సీ, ఎస్టీలపై దాడులు, దౌర్జన్యాలకు సంబంధించి తక్షణమే స్పందించి కేసు నమోదు చేసి త్వరితగతిన విచారణ జరిపినప్పుడే సరైన న్యాయం అందించగలుగుతామని నాగర్‌కర్నూల్ రెవిన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు వచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి త్వరితగతిన కేసును ఇన్వెస్టిగేషన్ చేసి ప్రాథమికంగా 25శాతం నష్టపరిహారం ఇప్పించాలని సూచించారు. కేసును 60రోజుల్లోగా పరిష్కరించకపోతే బలహీనపడే అవకాశముందని, కాబట్టి చార్జ్ షీట్ దాఖలు చేసి క్లియర్‌గా ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులకు సంబంధించి వివిధ సెక్షన్ల కింద 47రకాల కేసులు నమోదు చేయుటకు, నష్టపరిహారం అందించుటకు చట్టం రక్షణ కల్పించిందన్నారు. కేసు తీవ్రతను బట్టి ప్రాథమికంగా ఎఫ్ఐఆర్ నమోదు స్థాయిలో బాధితులకు 25శాతం, చార్జిషీట్ దాఖలులో 50శాతం, కోర్టు విచారణ పూర్తయిన పిదప మరో 25శాతం నష్టపరిహారం అందించబడుతుందన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ దాడులకు సంబంధించి ఇప్పటి వరకు 359 కేసులు నమోదు కాగా అందులో 262 కేసులపై చార్జి షీటు దాఖలు చేశామని, ఇందులో 338 కేసులకు సంబంధించి బాధితులకు 4,48,61,250 రూపాయల నష్టపరిహారం మంజూరు చేసి అందజేశామన్నారు. మరో 18 కేసుల్లో బాధితుల నుంచి బ్యాంకు తదితర వివరాల సమాచారం సేకరించి వారందరికీ నష్టపరిహార డబ్బులు విడుదల చేస్తామన్నారు. అత్యాచార కేసులో ఉన్న ముగ్గురు బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మరో మూడు కేసులను రిజెక్ట్ చేశామని తెలిపారు. పలు కేసుల్లో పెండింగ్ ఉన్న ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆయన అదనపు ఎస్పీకి సూచించారు. ఇంటి పకల గొడవలు, పొలాల సమస్యలు వంటి చిన్న చిన్న కేసుల్లో సాధ్యమైనంత వరకు మనస్పర్థలు పోకుండా పరిష్కరించే దిశగా పోలీసులు కృషి చేయాలని సూచించారు. బాధితుల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని, వారు ఇచ్చే ఫిర్యాదులను స్వీకరించి 60రోజుల్లోగా చార్జిషీట్ దాఖలు చేయాలని, లేకుంటే కేసు నీరుగారే ప్రమాదముందని, బాధితునికి న్యాయం జరగకపోవచ్చన్నారు. చార్జి షీట్ సమయంలో ఆధారాలు పకగా సేకరించాలని,కోర్టులో పెండింగులో ఉన్న కేసుల సత్వర హియరింగ్‌కు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తో టచ్‌లో ఉండాలన్నారు. భూవివాద సమస్యలు మినహా మిగతా కేసులలో సత్వరమే ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అందరూ సమావేశానికి హాజరైతే కేసుల సమస్యల పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశానికి సభ్యులు సమయపాలన పాటిస్తే అధికారుల సమయం వృధా కాదన్నారు. అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బాలరాజ్ మాట్లాడుతూ బాధ్యులకు వెంటనే నష్టపరిహారం పరిహారం చెల్లించాలని, గ్రామాల్లో పండుగల సందర్భంలో సివిల్ రైట్ డేలను నిర్వహించాలని ఆయన కోరారు. జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామ్‌లాల్ మాట్లాడుతూ జిల్లాలో 17 ఎస్సీల హత్యలు, 11 అత్యాచారాలు, ఒక గ్యాంగ్ రేప్‌లపై కేసు నమోదు అయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ సమావేశంలో అదనపు ఎస్పి సిహెచ్ రామేశ్వర్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్ లాల్, కల్వకుర్తి డీఎస్పీ పార్థసారథి, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ ఆర్డీవోలు వెంకట్‌రెడ్డి, శ్రీను నాయక్, నాగరాజులు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కమలాకర్ రెడ్డి, విజిలెన్స్ కమిటీ సభ్యుడు బాలరాజు పాల్గొన్నారు.

మానవహారంతో ఆశా కార్యకర్తల నిరసన



నవతెలంగాణ-తెలకపల్లి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తలు ఆరవ రోజు నిరసన సమ్మెలో భాగంగా శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్ మాట్లాడుతు రాష్ట్రంలో ఆశా కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఆరోగ్యం విషయంలో అనేక సేవలు చేస్తున్న నేటికీ వారికి వేతనం అంటూ లేదన్నారు. తక్షణమే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18వేలుల్ల చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి ఈఎస్ఐ పీఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించియాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు చంద్రకళ, పుష్ప, స్వప్న, లక్ష్మమ్మ, లక్ష్మి, సావిత్రి, భారతి పాల్గొన్నారు.

ఉప్పునుంతల : పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఆశ వర్కర్స్ యూనియన్ తెలంగాణ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమ్మె 6వ రోజుకు మండల కేంద్రంలో జరుగుతున్న ఈ సమ్మెకు మద్దతుగా శనివారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు విజయ, హేమలత, రజిత, అనూష, చంద్రకళ, పూలమ్మ, విజయ, సాలమ్మ, గాయత్రి, కృష్ణా భాయి, బుజ్జమ్మ పార్వతమ్మ, పద్మ, చంద్రకళ, గెలవమ్మా, సుగుణ పాల్గొన్నారు.

కల్వకుర్తి : సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేపట్టిన ఆశా వర్కర్లు తమ పోరాటాన్ని రోజురోజుకు మరింత ఉధృతం చేస్తున్నారు. కల్వకుర్తి పట్టణంలో శనివారం ఆశ వర్కర్లు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు సునీత, దానమ్మ, సదాలక్ష్మి, సుభద్ర, చిట్టెమ్మ భాగ్య, దేవకమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో శనివారం ఆశా కార్యకర్తలు మానవహారం నిర్వహించారు. ప్రభుత్వం ఆశా కార్యకర్తలచే వెట్టి చాకిరి చేయిస్తూ తక్కువ వేతనం చెల్లిస్తుందని కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు సేవలు అందిస్తున్నామని ఆశా కార్యకర్తలను గుర్తించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరు రోజుల నుంచి సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మెకు దిగిన ఆశా వర్కర్లు ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సువర్ణ, శకుంతల, చంద్రకళ, లక్ష్మి, నాగలక్ష్మి, శోభ, జయశ్రీ, శైలజ, నాశ్రీన్, మానస, గౌరమ్మ, వెంకటమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 6వ రోజుకు చేరుకుంది. నిరవధిక సమ్మెలో భాగంగా ఆశా వర్కర్లు అంబేద్కర్ విగ్రహం చుట్టూ మానవహారాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.దశరథం, జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కళావతమ్మ పీహెచ్సీ మండల అధ్యక్షురాలు రాణి, శారద, రోజా, పద్మ, లింగమ్మ, రేణమ్మ, అన్నపూర్ణ, లలితమ్మ కళావతమ్మ, ఈశ్వరమ్మ, బాలమ్మ, హస్లీ, సంతోషమ్మ పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు చేపట్టిన నిరవధిక సమ్మెలో శనివారం సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ వి.సత్యం, మాజీ జెడ్పిటిసి దండు నరసింహ, స్థానిక ఎంపీటీసీ శశికళ శివశంకర్ పలువురు కాంగ్రెస్ నాయకులు వారికి సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లకు సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహులు రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, సీనియర్ నేత జంగయ్య ఆచారి, అశోక్ రెడ్డి, గాదరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలనీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి డిమాండ్ చేశారు. ఆయన శనివారం మండల కేంద్రంలోని కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు చంద్రకళ, కార్యదర్శి ఉమాదేవి, ఉపాధ్యక్షులు సుమతమ్మ, సహాయ కార్యదర్శి సూర్యకళ, మండల నాయకులు అలివేలమ్మ లక్ష్మమ్మ, వెంకటమ్మ, సైదమ్మ, ప్రియాంక ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఊరుకొండ : గ్రామాల్లో ప్రతినిత్యం వెట్టి చాకిరి చేస్తున్న ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె విరమించేది లేదని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే జగన్, వంగూరు మండల అధ్యక్షుడు కుర్మేటి వెంకటయ్యలు డిమాండ్ చేశారు. శనివారం ఊరుకొండ మండల కేంద్రంలోని కల్వకుర్తి -జడ్చర్ల ప్రధాన రహదారిపై ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన 6వ రోజు సమ్మె నిర్వహించారు. ఆశా వర్కర్ల సమ్మెకు కేవీపీఎస్ జిల్లా, మండల నాయకులు పూర్తి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, మండల కార్యదర్శి నర్మద, మండల ఆశ వర్కర్లు పుష్ప, నిర్మల, జయమ్మ, భాగ్య, అమృత, మణెమ్మ రాణి, వెంకటమ్మ, బాలమణి, మంజుల, జానకమ్మ, జంగమ్మ, సరస్వతి, సుజాత, చంద్రకళ, రాధ, పద్మ భాగ్య, నాగమణి, చెన్నమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బల్మూరు : ఆశ కార్యకర్తలు నిర్వహిస్తున్న సమ్మెకు శనివారం బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుద్దేటి కృష్ణ, మోత్కూరి నాగార్జున, అచ్చంపేట అసెంబ్లీ ఉపాధ్యక్షులు పానుగంటి ఈశ్వర్, బల్మూరు మండల నాయకులు చింత నాగయ్య, రాములు, బాలకృష్ణ పాల్గొన్నారు.

పొర్లు దండాలు పెడుతూ అంగన్వాడీల నిరసన

నవతెలంగాణ- తెలకపల్లి

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ ప్రాజెక్టు కార్యదర్శి డి.చంద్రకళ అన్నారు. అంగన్వాడి ఉద్యోగుల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని శ్రీశైలం ప్రధాన రహదారిపై అంగన్వాడి ఉద్యోగులు పోరులుతూ దండాలు పెడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 20రోజుల నుంచి సమ్మె చేస్తుంటే కనీసం స్పందించకపోవడం దారుణమని ఇంతటి దుర్మార్గమన్నారు. ప్రభుత్వాన్ని ఇప్పటివరకు చూడలేదని ప్రభుత్వం ఇదే పద్ధతి కొనసాగిస్తే రాబోయే కాలంలో అంగన్వాడీల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల జీవితాలతో చెలగాటమాడుతూ పిల్లలకు పౌష్టికాహారం



అందకుండా చేస్తుందన్నారు. ప్రభుత్వంపై దశల వారి పోరాటాలు చేస్తున్న కలెక్టరేట్ కార్యాలయాలు ముట్టడి చేసిన ఉలుకు పలుకు లేకుండా ఉందని కనీసం మహిళా ఉద్యోగులు సమ్మె చేస్తున్నారన్న సానుభూతి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్, అంగన్వాడి యూనియన్ నాయకులు జహీరా బేగం, ప్రభావతమ్మ, అక్బర్, సుకన్య, విద్యావతి, సులోచన, శ్రీలత, అభిభ, సుగుణ, అలివేలుమంగా పాల్గొన్నారు.

అచ్చంపేట : అంగన్వాడీ టీచర్లు, ఆయాల న్యాయమైన డిమాండ్లను, ప్రభుత్వం పరిష్కరించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు, బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న నిరసనలకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో బల్మూర్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, వార్డ్ కౌన్సిలర్ గౌరీ శంకర్, నాయకులు ఎండీ గౌస్ పాష ఉన్నారు.

బల్మూరు : అంగన్వాడీల సమ్మెలో భాగంగా శనివారం దండాలతో నిరసన తెలిపారు. సమ్మె కార్యక్రమంలో బల్మూరు ప్రాజెక్టు అంగన్వాడీలు ఆలయాలతో పాటు యూనియన్ నాయకులు లీలావతి, జయప్రద, భాగ్యమ్మ, పోచమ్మ పార్వతమ్మ, సుగుణ, మంజుల, శాంతమ్మ , తిరుపతమ్మ, యాదమ్మ, కృష్ణవేణి, బాలకిష్టమ్మ, కృష్ణమ్మ బాలమణి ఉన్నారు.



కోడేరు : అంగన్వాడీ వర్కర్లకు న్యాయం చేయాలని అంగన్వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్లు రిటైర్మెంట్ సమయంలో టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు యివ్వాలన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 20 రోజులకు చేరింది. ఈ సమ్మె సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టారు. నిరవధిక సమ్మెలో భాగంగా అంగన్వాడి టీచర్లు, ఆయాలు 20రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మండల కేంద్రంలోని ప్రతి దుకాణాలకు వెళ్లి బిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.దశరథం, మండల అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సాయిలీల, ప్రధాన కార్యదర్శి నిర్మల, జ్యోతి, కృష్ణవేణి, అంజనమ్మ ఖాజాబీ, చంద్రకళ, గీత, విద్యావతి పాల్గొన్నారు.

బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించాలి

- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

నవతెలంగాణ-తిమ్మాజిపేట



బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించాలని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. పదేళ్ల ప్రజా ప్రస్థానంలో మర్రన్న యాత్రలో మూడు మండలాలు పూర్తయిన సందర్భంగా శనివారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గ్రామాలకు ఎమ్మెల్యేలు వెళ్తే నిరసన తెలిపేవారు ఇప్పుడు ఘనంగా స్వాగతం పలుకుతున్నారన్నారు. 2014 ఎన్నికల్లో పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేస్తానని చెప్పిన ప్రధాని ఏ ముఖం పెట్టుకొని వస్తున్నావని విమర్శించారు. పాలమూరును దత్తత తీసుకొని ఎన్నికల కోసం మళ్ళీ ఇప్పుడు వస్తున్నారని విమర్శించారు. జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదు బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే జాతీయ హోదా ప్రకటన చేయించండన్నారు. గుజరాత్‌పై ఉన్న ప్రేమ పాలమూరు ప్రజలపై లేదని విమర్శించారు. పాలమూరు, కాళేశ్వరానికి ఒక్క పైసా ఇవ్వలేదని తెలంగాణ బిల్లుపై అక్కసు వెళ్లగక్కారు. అలాంటి పార్టీకి తెలంగాణ ఓట్లు సీట్లు అవసరమా..? అన్నారు. తెలంగాణ మీద బీజేపీ విషం కక్కుతుంది తెలంగాణ ప్రభుత్వం ఎన్నో కేసులను జయించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులకు సొంత ప్రయోజనాలే పరిమితమయ్యాయన్నారు. ప్రతిపక్షాలు ఉదయం, రాత్రి ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదని రాష్ట్రం, జిల్లాని భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. మిషన్ భగీరథ, 24గంటల కరెంటు, రైతుబంధు, రైతుభీమాలాంటి పథకాలు అమలు చేస్తున్నాం తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం సీఎం కేసీఆర్‌కు తెలుసు సీఎంను తిట్టి పెద్దవాళ్లం కావాలని ప్రతిపక్ష నాయకులు భావిస్తున్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకుంటారు కాంగ్రెస్ కర్ణాకలో 24గంటల కరెంటు ఇవ్వరు, రైతుబంధు, రైతుభీమా ఇవ్వరు ప్రతిపక్షాల పగటి కలలు కల్లలే అరణ్య వాసం తప్పదని అన్నారు. ఈ సమావేశంలో డీసీసీపీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకాని శ్రీనివాస్ యాదవ్ మండల ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ఉన్నారు.

4న కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-కందనూలు



జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించా లని, అదే విధంగా 2022 మార్చ్ 15న ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.2వేలు వేతనాలు వెంటనే అమలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడు తూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 4న కలెక్టరే ట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, పార్వతమ్మ అలివేలమ్మ చిట్టెమ్మ, గౌరమ్మ, భాగ్యమ్మ, లక్ష్మి, వెంకటమ్మ నరసమ్మ, అనురాధ, కృష్ణవేణి, మంగమ్మ, శశికళ, అరుణ పాల్గొన్నారు.

తెలకపల్లి : తమ సమస్యలను పరిష్కరించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పెంచిన వేతనాలు చెల్లించాలని కోరుతూ శనివారం మధ్యాహ్న భోజన కార్మికులు ఒంటి కాలుపై నిలబడి నిరసన సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాసు లక్ష్మణ్ వారికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు గీతారాణి, సరస్వతి, పుష్ప, పార్వతమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌కు అతిథి అధ్యాపకుల వినతిపత్రం



అచంపేట్ రూరల్ : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలంటూ అతిథి అధ్యాపకులు అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజుకు శనివారం అమ్రాబాద్‌లో వినతి పత్రం ఇచ్చారు. సమాన పనికి సమాన వేతనం, 12 నెలల వేతనం, ఆటో రెన్యూవల్ చేసి తమను ఆదుకోవాలంటూ వేడుకున్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అతిథి అధ్యాపకులు పి.శంకరయ్య, బి.రమేష్, జి.ఆంజనేయులు, కే.రేవతి, ఎన్.మల్లయ్య, ఎం.మధుసూదన్, ఏ.సుష్మ పాల్గొన్నారు.

'తెలంగాణ రాష్ట్రంలో కేపీఆర్ అరాచక పాలన'

నవతెలంగాణ-కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అరాచక పాలన సాగిస్తున్నా రని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఆయనకు గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నార న్నారు. పట్టణంలోని పలు వార్డులలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రాహుల్, గోపాల్, అనిల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ గద్వాల
ఆదివారం | అక్టోబర్ 01, 2023 | www.navatelangana.com

మళ్ళీ హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ గారే..

- కాంగ్రెస్ పార్టీ హామీలు అన్ని ఉత్తవే.
- అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్.వి.యం.అబ్రహం



నవతెలంగాణ - అయిజ

మళ్ళీ హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ గారేనని ,కాంగ్రెస్ పార్టీ హామీలు అన్ని ఉత్తవే. అని అలంపూర్ శాసన సభ్యులు డాక్టర్.వి.యం.అబ్రహం అన్నారు. అయిజ మున్సిపాల్టీ లోని కాలని కు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువరు టైగర్ యోబు మరియు అంజి గార్ల ఆధ్వర్యంలో 600 మంది బీఆర్.ఎస్. గూటికి చేరారు. వారిని అలంపూర్ శాసన సభ్యులు డాక్టర్.వి.యం.అబ్రహం గులాబీ కండువా కప్పి పార్టీలోని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాబోయే రోజుల్లో భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. దేశ రాజకీయాలు క్రియాశీల పాత్ర పోషించాలనుకుంటున్న కేసీఆర్ అడుగులో అడుగులు వేసే విధంగా ఇతర పార్టీ కార్యకర్తలు బి.ఆర్.ఎస్. వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. గ్రామాల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న కుట్రలను ప్రతి కార్యకర్త సరైన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రైతులకు 3 గంటల కరెంట్ చాలు అని పేర్కొన్నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తు రైతులను కాపాడుకున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ గారు అని గర్వంగా చెప్పొచ్చు తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు దేశంలో ఏ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది గత ప్రభుత్వాల నిర్లక్ష్యల పాలన వల్ల సరైన నీటి వసతి కరెంటు లేక ఎంతమంది రైతులకు ఆత్మహత్యలు చేసుకునేవారు కానీ నేడు వాటికి భిన్నంగా సీఎం కేసీఆర్ పాలనలో రైతుబంధువులకు కేసీఆర్ గారు రైతుల కోసం రైతు బంధు రైతు బీమా 24 గంటల ఉచిత వ్యక్తి రైతులకు అన్ని విధాలు అండగా ఉంటూ రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆశిస్తున్నాను శ్రమించిన ఏకైక నాయకుడు ప్రపంచంలోనే సీఎం కేసీఆర్ ని గర్వంగా చెప్పుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

అన్నదాతలను అనాధలుగా మారుస్తున్నారు.



నవతెలంగాణ - అయిజ

అన్నదాతలను అనాధలుగా మారుస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ శిక్షావలి ఆచారి అన్నారు. అయిజ మున్సిపాలిటీ లో ఓల్డ్ బస్టాండ్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ శిక్షావలి ఆచారి మాట్లాడడం జరిగింది. అధికారుల నిర్లక్ష్యంతో జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్నదాతలను అనాధలుగా మారుస్తున్నారు. కలెక్టర్ గారు మరియు ఆర్ డి ఓ గారు మరియు మండల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో ధరణిలోని సమస్యల వల్ల ఒక్కొక్క రైతు ఐదుసార్లు అప్లై చేసుకున్న వాళ్లకి ఏమి చెప్పకుండానే రిజెక్ట్ చేస్తున్నా అధికారులు.మ్యుటేషన్ పెండింగ్ డీఎస్ పెండింగ్ అవుట్ సైడ్ నుండి అగ్రికల్చర్ గా మారాలన్న ఒక్కో రైతు నాలుగుసార్లు లేదా ఐదు సార్లు అప్లై చేసుకున్న వాళ్లకేం చెప్పకుండానే రిజెక్ట్ చేస్తున్న చరిత్ర జోగులాంబ గద్వాల జిల్లా అధికారులకు చెందుతుంది.నెలకు రైతుల నుండి 5 లక్షల నుండి 6 లక్షల రూపాయల వరకు అక్రమంగా వసూలు ప్రభుత్వానికి అనధికారికంగా సహకరిస్తున్న అధికారులు. రైతుల సమస్యలు పట్టించుకోకుండా వాళ్లతో డబ్బులు వసూలు చేస్తున్న జోగులాంబ జిల్లా గద్వాల్ కలెక్టర్ మరియు ఆర్డీవో మరియు రెవెన్యూ అధికారులు.ఎకరాకు రైతుల నుండి ధరణి సమస్యలకు వెయ్యి 2000 వసూలుచేసి వాటి యొక్క పేపర్లు తీసుకోకుండా ఇష్టానుసారంగా పంచనామాలు రాసి కలెక్టర్ కు పంపి రిజెక్ట్ చేస్తున్న అధికారులు ఎందుకు రిజెక్ట్ అయిందో కూడా సమాచారం ఇవ్వని అధికారులు.అప్పనంగా రైతుల నుండి ధరణి పేరుతో దండుకుంటూ డబ్బులు వసూలు చేస్తున్నారు. రాత్రి అనకా పగలనకా కష్టపడి వచ్చిన డబ్బులను కడితే సమాచారం ఇవ్వకుండా రిజెక్ట్ చేస్తున్నారు రెవెన్యూ అధికారులు మరియు కలెక్టర్ .వారసత్వంగా వస్తున్న ఆస్తులకు కూడా ఓవర్సీలు అడుగుతు తాతా ఆస్తి తండ్రి పేరు మీద ఎక్కి తండ్రి ఆస్తి కొడుకు పేరు మీద ఎక్కాలు అంటే తెలంగాణలో ఎక్కడలేని రూల్స్ ఓవర్సీలు పేరుతో చెప్పి రైతులను నానా ఇబ్బందుల పాలు చేసి డబ్బులను దోచేస్తున్న అధికారులు. రైతులు ఓ ఆర్ సి లకు అప్లై చేసి ఎనిమిది నెలలు అవుతున్న ఒక ఓఆర్సీ ఇవ్వలేదు. ఓ ఆర్ సి లకు నోటీసులు ఇవ్వాలన్న బయట ఎక్కడో రిటైర్డ్ ఎమ్మార్వోతో కొట్టించి ఇచ్చే దుస్థితి ఈ జిల్లాలోనే ఉంది. దీనిపై కలెక్టర్ ఒకసారి ఆలోచించాలని కోరడం జరిగింది.లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ బయట వ్యక్తులతో రాయించడం ఈ జిల్లాలోనే ఉంది.ఇప్పటివరకు జోగులాంబ గద్వాల జిల్లాలోని 675 ఓవర్సీలు పెండింగ్లో ఉన్నాయని ఆర్డిఓ అధికారులే చెబుతున్నారు.ఇంకా కొన్ని రోజులు ఆగితే ఎలక్షన్ కోడ్ వచ్చి పడతది అప్పుడు రైతులకు పురుగుల మందు డబ్బాలే శరణ్యం అవుతాయి అని మొత్తుకున్న వినని అధికారులు జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దిలేటి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మైనర్ బాబు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పాండురంగ ఐజ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ఉప్పరి బసవరాజు ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులను పర్మిట్ చేయాలి

నవ తెలంగాణ -ఊట్కూర్

అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కోరుతూ సమ్మెలో భాగంగా మక్తల్ పట్టణంలో అంగన్వాడీ టీచర్స్ ఆయాలు బోర్ల దండలుతో నిరాశన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కన్వీనర్ గోవిందరాజ్ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల 19 వ రోజు సమ్మెలో మక్తల్ ప్రాజెక్టులోని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్, మినీ టీచర్స్ నిర్వాధిక సమ్మెలో సెంటర్లు తాళాలేసి మా యొక్క న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నిరువధిక సమ్మెలో పాల్గొన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారు వీరంతా మహిళలుబడుగు, బలహీనవర్గాలకు చెందినవారే ఎక్కువ మంది ఉన్నారన్నారు గత 45 సంవత్సరాలు పైగా ఐసిడిఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్నారు.అయినా వీరికి కనీస వేతనం,పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యలేవి రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ప్రాజెక్టు అధ్యక్షురాలు డి విజయలక్ష్మి ప్రధాన కార్యదర్శి జమున ఉపాధ్యక్షురాలు యశోద సహాయ కార్యదర్శులు ఎస్.మంజుల, శ్రీలత, రాధిక, భాగ్యలక్ష్మి, గిరిజ, సుకన్య, సునీత మల్లమ్మ, భాగ్యమ్మ, సురేఖ, వెంకటమ్మ, మినీ టీచర్ లింగమ్మ, రేవతి, శ్రీలత, కే చంద్రకళ, మణెమ్మ,, రామేశ్వరి, ముంతాజ్ బేగం, పాల్గొన్నారు.



గౌడ కులస్తులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి

నవ తెలంగాణ ఊట్కూర్

దేశవ్యాప్తంగా ఉన్న గౌడ కులస్తులకు చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ గౌడ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గౌడ కులస్తుల దామాషా ప్రకారం చట్టసభలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం కల్పించి సీట్లు కేటాయించాలని, డిమాండ్ చేశారు కల్లుగీత వృత్తిని ఆధునికీకరించి గీత కార్మికులను ఆదుకోవాలన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో గౌడ సంఘం నాయకులు వెంకప్ప గౌడ్, నారాయణ గౌడ్,నరసింహులు గౌడ్, రవి గౌడ్, సురేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఓటర్ జాబితాలో రిజెక్టై నా మండలాల రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి



నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల

జిల్లాలో సర్వీస్ ఓటర్ల జాబితా మరియు ఫార్మ్ 6 కు సంబంధించి రిజెక్ట్ అయిన వాటి వివరాలు అన్ని మండలాల వారిగా రిపోర్ట్ పంపాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తాసిల్దార్లకు ఆదేశించారు. శనివారం కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దారుల సమావేశం నిర్వహించి జిల్లాలోని సర్వీస్ ఓటర్ల జాబితా మరియు ఇ ఆర్ ఓ నెట్ లో ఫార్మ్ 6 నందు రిజెక్ట్ అయి న కేసులను చెక్ చేసుకోవాలని, ఫారం 6, 7, 8 రిజెక్ట్ అయిన వాటి వివరాలు ఎందుకు రిజెక్ట్ అయిందో పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజెక్ట్ అయిన ఫారాలలో అర్హత ఉండి ఎందుకు రిజెక్ట్ అయిందో వాటి వివరాలు పొందుపరచాలన్నారు. ఫారం 6, 7, 8 మరోసారి తనిఖీ చేసుకొని బిఎల్వోలు పూర్తి సమాచారం నమోదు చేయాలన్నారు. అన్ని ఫారం లకు సంబంధించిన వివరాలు , రిజెక్ట్ అయినవారి పూర్తి వివరాలు ఆధారాలతో పాటు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎన్ని ఫార్మ్ 6 రిజెక్ట్ అయినవి, ఓటర్ జాబితా ను క్రాస్ చెకింగ్ నిర్వహించి ఈఆర్వో లాగిన్ లో పొందుపరచాలన్నారు. ధరణి మాడ్యుల్స్ పై మాట్లాడుతూఒక గ్రామము నుండి వచ్చిన పెండింగ్ దరకాస్తులను సిబంది స్తానికంగా ఉండి పంచనామా చేసి రిపోర్టు సబ్మిట్ చేయాలన్నారు. ప్రభుత్వ భూమి యా, అసైన్డ్ భూమి నా, దరకాస్తు ఇచ్చిన వారు పొజిషన్ లో ఉన్నారా లేదా అనేది చెక్ చేసి ఫోటో తీసి పంపించాలని అన్నారు. భూములకు సంబంధించిన సర్వే రిపోర్ట్ తీసుకొని పూర్తి సమాచారం రెవెన్యూ రికార్డ్ లలో ఉండాలన్నారు. దరణి కి సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని త్వరలో పూర్తి చేయాలన్నారు. ఆర్ ఐ లు పరిశీలించి పంచనామా నిర్వహించి వాళ్ళ కాస్తు లో ఉన్న ఫోటో తీసి రిపోర్టుంపాలన్నారు. నిజమైన లబ్దిదారుల కాదా గ్రామాలలో గ్రామ సభ నిర్వహించి అసలైన పట్టాదారు రూపొందించాలన్నారు. జిఎల్ఎం పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్, ఆర్డీవో చంద్రకళ, అన్ని మండలాల తాసిల్దారులు పాల్గొన్నారు.



శాస్త్రవేత్త కృష్ణకు కలెక్టర్ అభినందనలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పేదరికంలో ఉంటూ కష్టపడి చదువుకొని ఇస్రో శాస్త్రవేత్తగా ఎదిగిన కుమ్మరి కృష్ణ జిల్లాకు గర్వకారణమని , ప్రతి ఒక్క విద్యార్థి కృష్ణ కుమ్మరి ని ఆదర్శంగా తీసుకుని బాగా చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం జిల్లా ఐ డి ఓ సి సమావేశం హాలు నందు ఇస్రో శాస్త్రవేత్త ఉండవల్లి గ్రామానికి చెందిన కుమ్మరి కృష్ణ అభినందన సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృష్ణను మొమెంటు ,శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉండవెల్లి గ్రామానికి చెందిన కుమ్మరి కృష్ణ ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం చదివి అనంతరం వారి తల్లిదండ్రులు వారి తల్లి నాన్నతాత గారి ప్రోత్సలంతో ఇస్రో సైంటిస్ట్ వరకు ఎదిగాడని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాను దేశస్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన కుమ్మరి కృష్ణ అందరికీ ఆదర్శనీయుడని, జిల్లా స్వీప్ ఐ ఖాన్ గా ఎన్నిక కాబడ్డరని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని కృష్ణ నిరూపించాడని అన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదని పరిస్థితులను బట్టి నడుచుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ యువత ఇటు వంటి అవకాశాలను అందిపుచ్చు కోవాలని, మారు ముల ప్రాంతం లో పుట్టి తెలుగు మీడియం చదివి ఈ స్తాయి కి వచ్చిన సైంటిస్ట్ కృష్ణ ను ఆదర్శంగా తీసుకొని అందరు విద్యార్థులు పట్టుదలతో చదివి ముందుకు వెళ్లాలని అన్నారు. సన్మాన గ్రహీత కృష్ణ మాట్లాడుతూ ఉండవెల్లి మండలం జాడ్ పి ఎచ్ ఎస్ లో చదివానని, పాలిటెక్నిక్ తర్వాత బీటెక్ కంప్యూటర్ సైన్స్ ద్వారా సైంటిస్ట్ కెమెరా విభాగంలో పనిచేస్తున్నట్లు తెలిపారు. చంద్రయాన్ 3 విజయవంతం కావడంలో తన వంతు కూడా భాగం ఉందని అందుకు గర్విస్తున్నట్లు కృష్ణ తెలిపారు. పట్టుదలతో చదివ, తల్లి తండ్రుల సహకారం తో ముందుకెళ్లాలని అన్నారు. మనస్సు లో దృడంగా అనుకొని చేస్తే దేనినైన సాదిన్చావచ్చాన్నారు. కొంత మంది విద్యార్థులు సైంటిస్ట్ కృష్ణ తో మాట్లాడారు.ఈ సందర్భంగా కృష్ణ తల్లిదండ్రులను మద్దిలేటి, లక్ష్మి దేవిలను శాలువా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల అధికారి రమేష్ బాబు, జిల్లా అధికారులు , హృదయ రాజు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

సీడు పత్తి రైతులకు నష్ట పరిహారం ఇప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్

నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా నడిగడ్డ ప్రాంతంలో సుమారు 50 వేల ఎకరాలలో సీడు పత్తిని రైతులు 20 సంవత్సరాల నుండి సాగు చేస్తున్నారని ఈ సందర్భంగా రైతులు ఫౌండేషన్ సీడును నాటిన తర్వాత అతివృష్టి అనావృష్టి మరియు నకిలీ విత్తనాల వల్ల ఎర్ర తెగులు వైరస్ ఒకడం వల్ల 2015 16 నుండి వేల ఎకరాలలో పంటలు నష్టపోతున్నారని లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఈ సంవత్సరం కూడా సుమారు పదివేలు ఎకరాలలో నష్టం వాటిల్లిందని దీనిపై తెలంగాణ రైతు సంఘం గా గద్వాల కలెక్టర్ కార్యాలయం ముందు రెండుసార్లు ధర్నా నిర్వహించి కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అలాగే హైదరాబాదు వ్యవసాయ కమిషనర్ గారికి మూడు దాఫాల్గా వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గద్వాల రైతులకు సంబంధించిన సమస్యపై ఫైలు పెట్టాము తక్షణమే పరిష్కరిస్తామని రేపు మాపు అని చెప్తున్నారు తప్ప గద్వాల ప్రాంత సీడ్ పత్తి రైతుల సమస్యల మీద అధికారులకు గాని ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఇప్పటికే కంపెనీల తో మాట్లాడి పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందని రైతు సంఘం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్టపోయిన



రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు పర్యారం చెల్లించి ప్యాకెట్టు ధర 700 రూపాయలు పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని ఎకరానికి వడ్డీ లేని రుణం 2 లక్షల రూపాయలు ఇవ్వాలని జిల్లింగ్ అయిన తర్వాత రెండు నెలలు డబ్బులు రైతులకు చెల్లించాలని జిల్లాలో రైతులకు సంబంధించి పాసు ఫెయిల్ అయిన విత్తనాలను రైతులు తెలుసుకునే విధంగా వ్యవసాయ అధికారులతో సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బాల్ రెడ్డి శ్రీనివాసులు జిల్లా నాయకులు వివి నరసింహ ఉన్నారు.

దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఏకైక నాయకులు కేసీఆర్ : ఎమ్మెల్యే

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావనం ఫంక్షన్ హాల్లో శనివారం దళిత ఆత్మీయ సమ్మేళనం సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే ప్రజాప్రతినితో కలిసి మహనీయుల చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. ఎమ్మెల్యేకి గజమాలతో ఘనంగా దళిత సోదరులు సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 50 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో కాంగ్రెస్ బీజేపీ నాయకులు రాష్ట్రాన్ని పాలించిన కానీ ఏనాడు దళిత అభివృద్ధిని బాగుచేసిన రోజులు లేవని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ దళితుల అభివృద్ధికై పరితపిస్తూ...దళిత బంధు పథకం కు శ్రీకారం చుట్టి దేశానికే ఆదర్శంగా నిలిచా రన్నారు.ఈ పథకంతో దేశమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైపు చూస్తుందని అన్నారు. అదేవిధంగా దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ...దళితుల అభ్యున్నతికై జిల్లా కేంద్రంలో ఏ పార్టీ నాయకులు చెయ్యలేనివిధంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం కు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండతో నేడు గద్వాల నియోజకవర్గంలో వలసలు లేకుండా



అభివృద్ధి చేసిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్రంలోని కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.మన పిల్లలు ఎదగడానికి విద్యాపరంగా గురుకుల పాఠశాలలను స్థాపించి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. దళితులంటే ఎలక్షన్ లలో ఓటు వేసే మరయంత్రాలు కాదని దళితులంటే ఇచ్చిన మాట ప్రకారం నమ్మకానికి,మానవత్వానికి మారుపేరని అన్నారు.నాటి కాంగ్రెస్ పాలనలో ఏనాడు దళితుల అభివృద్ధి కోసం పట్టించుకున్న పాపానపోలేదని అన్నారు. కార్యక్రమంలో...రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబు రామన్ గౌడ్,మల్దకల్ ఎంపీపీ వై.రాజారెడ్డి, జడ్పిటిసిలు .ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, కౌన్సిలర్ మహేష్ , నాగిరెడ్డి, వైస్ ఎంపీపి రామకృష్ణ నాయుడు, వీరన్న బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, చక్రధర్ రావు, సత్య రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, మండలం పార్టీ అధ్యక్షులు రాముడు, ఉరుకుందు, వెంకటన్న, సర్పంచులు,ఎంపీటీసీలు గద్వాల టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామేశ్వర్ కురుమన్న, ఉపసర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు రంజిత్ కుమార్, దళిత నాయకులు భాస్కర్, అశోక్, పూడూరు చిన్నయ్య కన్న, ఆనంద్ , మహేష్, విజయ్, గద్వాల టౌన్ పార్టీ యూత్ అధ్యక్షుడు గంజి పేట మధు,, మల్దకల్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ , నియోజకవర్గంలోని ఆయా మండలాల దళిత ,ఆయా మండలాల దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఆశలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

అలంపూర్ : రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఆశా వర్కర్ల సార్వత్రిక సమ్మెలో భాగంగా శనివారం అలంపూర్ మండల కేంద్రంలో ఆశ వర్కర్లు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. నరసింహ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెన్ఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని, పిఎఫ్ ఇఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు ఇవ్వాలని, ఫిక్స్ వేతనం అమలు చేయాలని, డిమాండ్ చేశారు. చాలిచాలని వేతనాలతో వారు కాలం వెళ్లదీస్తున్నారని, వేతన సంబంధం లేని పనులు వారికి చెప్పకూడదని వాటికి ప్రత్యేక అలవెన్సు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆశ వర్కర్లు నాగేశ్వరమ్మ, అంజలి, మేరీ, మంజుల, కృష్ణవేణి, బి.పద్మావతి, విజయమ్మ పద్మ చిట్టెమ్మ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : ఆశలను ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలి. ఫిక్స్ వేతనం 18 వేలు ఇవ్వాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ ఆశలకు 5లక్షలు కల్పించాలని సిఐటియు జిల్లా సహకార దర్శి గోవిందరాజు అన్నారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర పిలుపులో భాగంగా నిర్వాధిక సమ్మె 6 వ రోజు ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్వహించారు ఆశలు కళ్ళకు గంటలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెకు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 40 వేల మంది ఆశలు పని చేస్తా ఉన్నారు ఆశలకు పని బట్టి పరితోషకం



చెల్లిస్తున్నది. ఆశలు గొంతెమ్మ కోరికలు కోరలేదని పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు ఫిక్స్ వేతనం, 18000 ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ,చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలి,ప్రభుత్వ ఆసుపత్రులలో ఆశలకు వెయిటింగ్ గదులుకేటాయించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలి.ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల కల్పించాలి. పరితోషకం లేని పనులుఆశలతో చేయించరాదన్నారు.పని భారం తగ్గించాలి. జాబ్ చార్ట్ విడుదల చేయాలి. ఆశలకు ప్రస్తుత సెలవులు కల్పించాలన్నారు.ప్రభుత్వం యూనియన్ నాయకులతో చర్చించి ఆశల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి నాయకురాల స్వప్న,అమీనా బేగం ఇందిరా, యశోద, గోవిందమ్మ, సుజాత, పార్వతమ్మ, వెంకటమ్మ జ్యోతి, కే సుజాత, ఆశ బి, పద్మ, రాధిక, ఆశమ్మ, రసీదా బేగం, పాల్గొన్నారు

ఊట్కూర్ : ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సలీం ఉపాధ్యక్షులు ఎల్కోటి చెన్నప్ప అన్నారు. మండల కేంద్రంలో ని ఊట్కూర్ లో ఆశ వర్కర్ల ఆరవ రోజు సమ్మెకు మద్దతుగా సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లు ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి కరోనా లాక్ డౌన్ విధించి ససమయంలో ప్రజల ఆరోగ్య కాపాడిన వారిలో మొదటి వారియర్స్ గా నిలిచారన్నారు. కంటి వెలుగు, వ్యాధినిరోధక టీకాలు శస్త్ర చికిత్స, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలన్నింటిలో అమలు చేస్తూ విజయవంతంగా అయ్యేవిధంగా కృషి వేసినారన్నారు. పొద్దస్తమానం కష్టపడుతున్న ఆశ వర్కర్లకు కనీస వేతనాలు ఈఎస్ఐ పీఎఫ్ ఇన్సూరెన్స్ పథకం సెలవులు వేతనాలు అమలు కావడం లేదని ఆరోపించారు ఆశ వర్కర్లు పారిస్తోషికంతో సరిపెట్టుతున్నారన్నారు. ఆశాల పని చేయించుకుంటూ వెట్టి చేసుకుంటున్నది ప్రభుత్వం వారి సేవలకు విలువ కట్టలేని విధంగా ఉన్నది వారు కనీస వేతనం 16000 రూపాయలు డిమాండ్ న్యాయమైనది జాబ్ చార్ట్ ను ప్రకటించి కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేయా డిమాండ్ చేశారు ఆశ మండల కార్యవర్గ సంఘం అధ్యక్షులు జనాభి సిఐటియు మండల కన్వీనర్ నారాయణ ఐఎఫ్టియు నాయకులు కృష్ణయ్య చిన్న బాలు గోవిందు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేట జిల్లా రైతులకు సాగునీరు ఇప్పించాలి

నవతెలంగాణ - ఊట్కూర్

నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు జీవో 69 అమలు చేపించి నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారానే ఇప్పించాలని భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ చిత్రపటానికి మండలం ఎర్గాట్ పల్లి లో జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా ఆధ్వర్యం లో రైతులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ రేపు పాలమూర్ ప్రజాగర్జన బహిరంగ సభ కు వస్తున్న సందర్భంగా నారాయణ పేట జిల్లా రైతులకు నేటి నుండి నాటి వరకు పాలకులు చేసిన అన్యాయాన్ని వారి దృష్టికి తీసుకోవడం కోసం ఈ వినతి పత్రం సమర్పించామన్నారు ఈ వినతి పత్రాన్ని పి యం ఓ అలాగే ప్రధాని మోదీ కి ట్విట్టర్ ద్వారా పంపుతామన్నారు నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వాలని 2014 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గవర్నర్ జీవో 69 జారీ చేసి నారాయణ పేట జిల్లా లోని పది మండలాలకు 1,50,000 ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని చెప్పారు.కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ జీవో రద్దు చేసి నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు రాకుండా చేశారని అవేదన వ్యక్తం చేశారు.ఒక వేళ ఆ రోజు ఈ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఉంటే నారాయణ పేట జిల్లా రైతులకు మూడు పంటలకు సాగునీరు వచ్చేది.జిల్లా మొత్తం శస్యశ్యామలం అయ్యేది అని అభిప్రాయం వ్యక్తం చేశారు .బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఈ జీవో రద్దు చేయడం వల్లనే నేడు జిల్లా రైతులు సాగునీరు లేక వలసలు వెళుతున్నారని పేర్కొన్నారు. ఈ వలసలు ఆపలంటే పేట జిల్లా రైతులకు సాగునీరు జూరాల ప్రాజెక్టు లోని 7.10 టి యం సి నికర జలాల తోనే ఊట్కూర్, జాజాపూర్,జయమ్మ, కాన్కూర్తి చెరువులు నింపి రైతుల పొలాలకు అందించాలని కోరారు పాలమూర్ ఎత్తిపోతల ద్వారా నారాయణ పేట జిల్లా కు సాగునీరు ఇవ్వడం అసాధ్యం అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో రైతులు సంజయ్,హన్మంతు, తిప్పయ్య, వెంకటప్ప, శేకర్, మల్లయ్య, శీనప్ప, తమ్మప్ప, చంద్రప్ప, బాలరాజ్, ఆశప్ప, అనిల్, రఘు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని వల్లభాపు రం గ్రామ ఉప సర్పంచ్ సుజాత తో పాటు పలువురు యువకులు, చిన్నంబావి మండలం లోని చిన్నమారు గ్రామానికి చెందిన యువకులు వీపనగండ్లలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి బారసలో చేర్చుకున్నారు అనంతరం వివిధ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే దేయమని నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు ఇంతకుముందు ఎంపీపీ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరరావు, తూముకుంట సింగిల్విండో చైర్మన్ రామన్ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షులు మల్లయ్య యాదవ్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా పెద్ద మారు గ్రామ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, రాము, నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, కోటిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదవ స్వామి, ఏ టూరి, కురుమయ్య, తేజ రెడ్డి, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల సహాయం



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు,గ్రంథాలయానికి 1982-1983 బ్యాచుకు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు శనివారం నాడు తహశీల్దార్ అబ్రహాం లింకన్, సర్పంచ్ రామ్ నారాయణ అధ్వర్యంలో ర్యాకులను,పుస్తకాలను అందజేశారు.ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ అబ్రహాం లింకన్ మాట్లాడారు.పుస్తకాలు మంచి నైపుణ్యాన్ని కలిగిస్తాయని,అందరూ చదవడం నేర్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయులు మహేందర్ గౌడ్,సుదర్శన్ రావ్,పూర్వ విద్యార్థులు జగదీష్,రంగన్న, విశ్వనాథం,కోటేశ్వర్,రవూఫ్, శివానంద్,అమీర్,కృష్ణ సుమిత్ర,శ్రీదేవి,జయప్రద, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట
ఆదివారం అక్టోబర్ 01, 2023 www.navatelangana.com



టీబీ వ్యాధిపై అవగాహన

ఉండవల్లి : మండలంలోని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. శనివారం మానపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రజియా బేగం ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. జ్వరంతో దగ్గు, ఆయాసము బరువు తగ్గడం తేమడ ద్వారా క్షయ వ్యాధి రావచ్చని పరీక్షల అనంతరం పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించేందుకు అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ప్రభుత్వం క్షయ వ్యాధిగ్రస్తులకు నెలకు 500 రూపాయల చొప్పున ఆర్థిక సాయం చేస్తుందని వారు తెలిపారు పౌష్టికాహారం కోసం ప్రభుత్వం క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తగ్గు చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు పరీక్షలు చేయించుకొని రోగ నిర్ధారణ అనంతరం మందులు వాడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సత్యనారాయణ చంద్రన్న ఏఎన్ఎం సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



గట్టు : మండల పరిధిలోని మిట్టదొడ్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు 20మంది కాంగ్రెస్ తాలూకా కో-ఆర్డినేటర్, జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మిట్టదొడ్డి గ్రామానికి చెందిన వారు పార్టీలో చేరిన అనంతరం మాట్లాడుతూ రెండు పర్యాలుగా అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కృషి చేయకపోవడం వలన కాంగ్రెస్‌లో చేరామన్నారు. మా ప్రాంతానికి అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌తో సాధ్యమాన్నారు. నాగరాజు, దిబ్బ వీరేషు, ముక్కర వీరేషు, వినోద్, అంజి, అన్వేష్, వేరేశు, బెల్లం వేరేషు, కృష్ణా, రామ కృష్ణ, హరి పార్టీలో చేరారు.

అస్ప్రెషన్ బ్లాక్ డాప్లమెంట్ కార్యక్రమం ప్రారంభం



గట్టు : మండలం నుంచి ఎంపీపీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలోని పెద్దవరం లో దేశ రాజధాని ఢిల్లీలో భారత్ మండపంలో జీ 20 దేశాల సమావేశం జరిగిన భారత్ మండపంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఆస్పిరేషన్ బ్లాక్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ను ప్రారంభించి భారత ప్రధాన మంత్రి సందేశం దేశంలో 500 బ్లాక్‌లను గుర్తించామని, వాటిని అభివృద్ధి చేసే క్రమంలో మీరు చాలా కృషి చేయవలసి ఉన్నదని ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఉద్దేశించి ప్రధానమంత్రి సందేశాన్ని తెలియజేశారని ఎంపీపీ విజయ్ కుమార్ ఒక ప్రకటన శనివారం తెలియజేశారు. ఆయనతో పాటు ఎంపీడీవో చెన్నయ్య, సర్పంచులు సిద్ధ రామప్ప, సెంట్రిక్ ఆంజనేయులు గౌడ్, ప్రవీణ, రాయుడు పాల్గొన్నారు.

గుడి అభివృద్ధికి విరాళం



గట్టు : మండలం ఇందువాసి గ్రామంలో వాల్మీకి గుడికి అభివృద్ధి కొరకు గట్టు సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి ఇందువాసి గ్రామంలో వాల్మీకి గుడికి కలర్ దాత రూ.50వేలు విరాళం అందజేశారు. ఇచ్చినందుకు ఇందువాసి గ్రామ వాల్మీకి ప్రజలు, గ్రామ వాల్మీకి కమిటీ సభ్యులు ఉప సర్పంచ్ తిమ్మప్ప, మొద్దు రమేష్, ఎల్‌టి.తిమ్మప్ప, గురుపాద నాయుడు, ఎంబి.ఇంజన్న, గురు సెదన్న, జిబి.తిమ్మప్ప, జిబి. చంద్రప్ప, వీరందరూ, గట్టు సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జి వితరణ

గట్టు : మండల కేంద్రానికి చెందిన గ్రామ స్వరాజ్యం కమిటీ ఆర్గనైజేషన్ పదో వార్షికోత్సవం సందర్భం ను పురస్కరించుకొని ఎంపియుపి ఎస్ రాయపురం పాఠశాలలో గట్టు మండల స్థాయి 10 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం మరియు 200 మంది పాఠశాల విద్యార్థులకు 15 వేలు విలువచేసే టై, బెల్ట్ ను వితరణ అందజేశారు. ఈ సందర్భం ను పురస్కరించుకొని గ్రామ స్వరాజ్యం సంస్థ సలహాదారులు యు. సత్యనారాయణ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు సమాజంలో సామాజిక మార్పులకు నాంది పలకాలని సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలను కూకటివేళ్ల తో పెకిలించాలని, ఓటు చైతన్య అవగాహన సదస్సులు, హెల్త్, ఎడ్యుకేషన్ సంబంధించిన కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని అన్నారు రాయపురం గ్రామం అక్షరాస్యత శాతం తక్కువగా ఉందని ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు అక్షర శాతం పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. గ్రామ స్వరాజ్యం గత పది సంవత్సరాలుగా స్వచ్ఛందంగా ఇలాంటి డొనేషన్స్ తీసుకోకుండా సమాజ మార్పు కోసం తనవంతుగా కృషి చేస్తుందన్నారు అక్షరాస్యత శాతం పెంపొందించడానికి గట్టు మండల ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారని రాబోయే డీఎస్సీలో మరి కొంతమంది ఉపాధ్యాయులు గట్టుకు పోస్టింగ్ ఇస్తే ఉపాధ్యాయుల కొరత తీరుతుంది అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానాలు వృత్తిలో ప్రోత్సాహాన్ని ఇస్తాయన్నారు ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం నితి అయోగ్ గట్టు మండలాన్ని దత్తత తీసుకోవడం ద్వారా రాబోయే కొద్ది రోజుల్లో గట్టు మండలం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని ఆశ బావం వ్యక్తం చేశారు అనంతరం వివిధ గ్రామాలలో బోధిస్తున్న ఉపాధ్యాయులకు పది మందిని సెలక్షన్ చేసుకుని ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించారు అనంతరం వారికి ఘనంగా సన్మానం చేశారు అనంతరంగ్రామ స్వరాజ్యం వితరణ చేసిన టైబెల్టు బ్యాడ్జిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అశ్విని కి యు సత్యనారాయణ కొండారెడ్డి అందజేశారుఅనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు మెమెంటో శాలువాతో సన్మానం చేశారు. అక్షరాస్యత శాతం పెంపొందించడానికి గట్టు మండల ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారని రాబోయే డీఎస్సీలో మరి కొంతమంది ఉపాధ్యాయులు గట్టుకు పోస్టింగ్ ఇస్తే ఉపాధ్యాయుల కొరత తీరుతుంది అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానాలు వృత్తిలో ప్రోత్సాహాన్ని ఇస్తాయన్నారు. ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం నితి అయోగ్ గట్టు మండలాన్ని దత్తత తీసుకోవడం ద్వారా రాబోయే కొద్ది రోజుల్లో గట్టు మండలం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని ఆశ బావం వ్యక్తం చేశారునడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ద్వారా జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యార్థి కృషి చేస్తున్న సంస్థ ప్రతినిధులకు ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు పాల్వాయి లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి కొండాపూర్ ప్రతాప్ ఈ సందర్భంగా చిరు జ్ఞాపికలు ఇచ్చి శాలువా మెమొండతో సన్మానం చేశారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశ్విని, నడిగడు తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ కొండాపురం ప్రతాప్ వార్డ్ మెంబర్ రమేష్, ఉపాధ్యాయులు రాజు సాగర్, పరుశరామ్, నర్సింల గౌడ్, నర్సింహులు రమేష్ గౌడ్, శ్రీనివాసులు, బుడ్డప్ప, వీరేష్, రమేష్, శివ కుమార్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ హైస్కూల్ కమిటి ఎన్నిక

నవతెలంగాణ -ధన్వాడ

మండల కేంద్రంలోని కొండాపూర్ తెలంగాణ గిరిజన సంక్షేమ హైస్కూల్, జూనియర్ కాలేజీలో పీడీఎస్‌యూ జనరల్ బాడీ సమావేశం నిర్వహించి పీడీఎస్‌యూ హైస్కూల్ కమిటీ శనివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు అశోక్, సహాయ కార్యదర్శి శివకుమార్, కోశాధికారి మల్లేష్‌తో పాటు 34మంది సభ్యుల తో స్కూల్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి, బాలు, జిల్లా నాయకులు కురుమూర్తి, మహేష్ పాల్గొన్నారు.



ఎకో పార్క్, అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలో రాష్ట్ర హెూం మంత్రి ఎండి మహమూద్ అలీ శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా జిల్లా కేంద్రంలోని బాహర్ పేట వీధిలో సయ్యద్ షా తకీ బాబా దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం 15వ వార్డులో అషటర్ ఖాన భూమి పూజా కార్యక్రమం, 10వ వార్డులో బీబీ దర్గా ఎదురుగా ఖబ్రాస్తాన్ కు ప్రహరిగోడ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజా, ఎక్లాస్ పూర్ లో రూ.2 కోట్ల తో చేపట్టిన ఏకో పార్క్ ను ప్రారంభించారు. తదుపరి అంజనా గార్డెన్స్ లో కేసిఆర్ తోఫా ఖాతుర్ ఖా భరోసా పథకం కింద నియోజకవర్గంలోని బీద మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రములో శాసనసభ్యులు ఎస్.రాజేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఇంతియాజ్ ఇసాక్, జెడ్పి చైర్ పర్సన్ కే .వనజ ఆంజనేయులు గౌడ్, మక్తల్ శాసనసభ్యులు చిట్టెం రాం మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్, జడ్పిటిసి అంజలి రాములు ముదిరాజ్, ఎంపీపీ అమ్మ కోళ శ్రీనివాస్ రెడ్డి, వివిధ మున్సిపల్ చైర్ పర్సన్, వార్డ్ కౌన్సిలర్లు మరియు ప్రజా ప్రతినిధులు, మైనారిటీ నాయకులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీ ,ఆశాల రాస్తారోకో



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ సమావేశంలో ఉన్నా రాష్ట్ర హెూమ్ మినిస్టర్ మహమూద్ అలీ కి వినతి పత్రం సమర్పించడానికి ఆశలు, అంగన్వాడీలు తమ సమస్యలను తెలియజేయాలని శనివారం మున్సిపల్ పార్కు నుంచి బయలుదేరిన అంగన్వాడి, ఆశాలను పోలీసులు మధ్యలోనే అడ్డుకోవడంతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.అంగన్వాడీలు గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం నారాయణపేట జిల్లాకు వచ్చిన హెూం మంత్రి మహమ్మద్ అలీకి తమ సమస్యలు తెలియపరుద్దామని వెళ్లుచుండగా పోలీసులు మధ్యలో ఆపేసి మంత్రికి తమ సమస్యలు చెప్పుకోవడానికి పోలీసులు అవకాశం ఇవ్వకపోవడం కలవనివ్వకపోవడం దారుణమని సేటు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. వెంకటరామరెడ్డి బలరామ్ లు విమర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంక ట్రామారెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం మాట్లాడుతూ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా పోలీసుల చేత అణిచివేయాలని చూడడం దారుణమని విమర్శించారు. అంగన్వాడీల, ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం అయ్యేదాకా సమ్మె కొనసాగుతుందని తెలిపారు. అంగన్వాడి ఆశాల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తే చంద్రబాబుకు, వైయస్ రాజశేఖర్ రెడ్డి కి పట్టిన గతే నేటి చంద్రశేఖర రావుకు పడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం తీరును నిరసిస్తూ మున్సిపల్ పార్క్ దగ్గర పొర్లు దండాలు పెట్టారు. మున్సిపల్ పార్క్ దగ్గర జరిగిన నిరసన ధర్నాలో బిజెపి జిల్లా కార్యదర్శి సత్య యాదవ్ హాజరై మద్దతుగా తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగనవాడి ,ఆశల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో వారి ఉసురు ప్రభుత్వానికి తగులుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సావిత్రి ,ఇందిరా ,హారిక ,సువర్ణ పద్మమ్మ ,రాణి, శారద, చన్నమ్మ,ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి ఆశ యూనియన్ నాయకులు నాగమణి, విజయలక్ష్మి,రాధిక లతోపాటు 200 మంది అంగన్వాడి టీచర్ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించాలి



నవతెలంగాణ -మాగనూర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మూడవరోజు నిరవధిక సమ్మెలో భాగంగా మాగనూరు మండల కార్యాలయం ముందు నిరసన దీక్ష చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కో కన్వీనర్ అంజనేయులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని జీవో నెంబర్ 8 ప్రకారం 2022 మార్చి 15 న అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి గారు ప్రకటించినటువంటి 2000 వేతనం ఏరియర్స్ తో కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఐదు జతల కాటన్ బట్టలు ఇవ్వాలని సబ్సిడీపై గ్యాస్లు ఇవ్వాలని గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని మెనూ ప్రకారం ఉద్యోగ భద్రత రాజకీయ వేధింపులు అరికట్టాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మాగనూరు మండల అధ్యక్షురాలు ప్రమీల, లక్ష్మీదేవమ్మ, గౌసియా, సారా, శంకరమ్మ, సుగుణమ్మ సత్యనారాయణ, కృష్ణ మండల అధ్యక్షురాలు గంగమ్మ బాబు, పార్వతమ్మ సవరమ్మ మంగమ్మ, శారదమ్మ సుజాత, రాధమ్మ వెంకటమ్మ లక్ష్మి గజలమ్మ, ఆశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులుగా ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న 55 వేల మంది వంట కార్మికుల కు ఏఐటియుసి పోరాటాల ఫలితంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 138 , 139 ,141 జీవోల ప్రకారం 137 కోట్ల 41 లక్షల 40 వేల రూపాయల పెండింగ్ బిల్లులు ఇచ్చేదాకా ఉద్యమాన్ని విరమించబోమని ఏఐటియుసి నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ వెల్లడించారు. శనివారం నాడు నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు కార్మికులతో కలిసి మోకాళ్ళపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు దాటినా నేటికీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల జీవితాల్లో కానీ జీతాల్లో కానీ కనీస మార్పు కూడా లేకుండా పోయిందని , కార్మిక వర్గ హక్కులు హరించుకుపోతున్నాయని ఆయన ఆరోపించారు. నెలల తరబడి అప్పులు చేసి కిరాణా సామాన్లు , కూరగాయలు , కోడిగుడ్లు తదితర వస్తువుల కోసం మెడలో ఉన్న తాళిబొట్లు సైతం కుదువబెట్టి వంటలు చేసి విద్యార్థులకు వండిపెట్టి బిల్లుల కోసం , చేసిన కష్టం కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి దాపురించిందని , ప్రభుత్వం సైతం ఏ 10 12 నెలలకు ఒకసారి విడుదల చేసే బిల్లులు కూడా వడ్డీలకు సరిపోవడం లేదని వెంకటేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మి రేఖ సాయమ్మ ఎర్రమ్మ సత్యమ్మ కురుమూర్తి వెంకట్ రెడ్డి భీమమ్మ అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నది కాంగ్రెస్ నాయకులే

- అక్టోబర్ 4న కోస్గికి హరీష్ రావు రాక,
- ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవం, కుల సంఘాల భవనాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.
- విలేకరుల సమావేశంలో కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి.

నవ తెలంగాణ -కోస్గి

మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడుగడుగునా అడ్డుకుంటున్నది కాంగ్రెస్ నాయకులేనని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో గెలిచిన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి కొడంగల్ కు చేసిందేమీ లేదని అన్నారు. కొడంగల్ పేరుపై డబ్బు సంపాదన... ఎమ్మెల్యే గా కొడంగల్ లో గెలవాలి... హైదరాబాదులో చంద్రబాబు తో బినామీ కంపెనీలు పెట్టాలి డబ్బు సంపాదించాలి... ఇప్పుడు పిసిసి అయింది ఎమ్మెల్యే సీట్లు అమ్ముకోవడానికే అని ఎద్దేవ చేశారు. అభివృద్ధిని అడ్డుకోవడం కాంగ్రెస్ వాళ్ళ పని. కబ్జాలు పెట్టడం, ఇల్లు కట్టడం, డబ్బాలు వేసుకోవడం అదే వారి పని అభివృద్ధి మాత్రం లేదన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు నీకు రెండు .....నాకు రెండు అంటూ పంచుకున్నారు తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. ఆరు కోట్ల రూపాయలతో సయ్యద్ పహాడ్ నుండి ఏబీకే ఫంక్షన్ హాల్ వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. నష్టపోయిన బాధితులకు లో ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడంతో పాటు, గృహలక్ష్మి కింద నిధులను మంజూరు చేయనున్నామని అన్నారు. భారత్ మాళాలో భాగంగా మహబూబ్నగర్ నుండి చించోలి వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనుల లో సంపల్లీ నుండి లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ వరకు రోడ్డు వెళ్ళు పనులను ఎలక్షన్లోగా పూర్తి చేస్తామని అన్నారు. నియోజకవర్గానికి 54 కోట్ల ఎస్డిఎఫ్ నిధులు మంజూరు అయ్యాయని ఇందులో 34 కోట్ల రూపాయలను



దేవాలయాలు, కుల సంఘాల భవనాలకు మంజూరు చేశామని, 20 కోట్లు కోస్గి, కొడంగల్ మున్సిపాలిటీలకు మంజూరు చేయించామన్నారు. అక్టోబర్ 4 న కోస్గికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, భూగర్భ గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డిలు 50 పడకల ప్రభుత్వాసుపత్రి ప్రారంభం, 10 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని అన్నారు. అనంతరం సభ ఉంటుందని అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మైనార్టీల కోసం కాంప్లెక్స్ నిర్మాణం, సయ్యద్ పహాడ్ దగ్గర షెడ్డు తో పాటు గ్రేవీ యార్డు కోసం ఐదు ఎకరాల స్థలాన్ని అందజేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం డైరెక్టర్ ప్రతాపరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, జడ్పిటిసి ప్రకాష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శిధర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, కౌన్సిలర్లు బాలేష్ ,మాస్టర్ శ్రీనివాస్, బాల్రాజ్, జనార్దన్, బందప్ప, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, కో ఆప్షన్ సభ్యులు ఓం ప్రకాష్ ,అమృతమ్మ తదితరులు ఉన్నారు...

అంతరాష్ట్ర ఆటో దొంగల ముఠాను అరెస్టు

- నిందితుల నుండి 12 ఆటో లు స్వాధీనం.

నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల్

విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 29న సాయంత్రం నాలుగు గంటల సమయంలో గద్వాల్ దగ్గర అయిజ రింగ్ రోడ్డు వద్ద గద్వాల టౌన్ పోలీస్ లు, సీసీ ఎస్ పోలీస్ లు కలసి ఆటో లు దొంగతనం చేసే ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వెళుతుండగా పట్టుకొని వారి దగ్గర నుండి 12 ఆటో లను స్వాధీనం చేసుకోవడమైనది.

కేసు వివరాలు:తేది 02.09.2023 నాడు రాత్రి గద్వాల పట్టణంలో సుంకులమ్మ మెట్టు కాలనీకి చెందిన పక్రుద్దిన్ , అబ్దుల్ జలీల్ వయసు - 32 సం "లు, వృత్తి - ఆటో డ్రైవర్ అను వ్యక్తి తన ఇంటి ముందు ఆటో నిలువుకొని ఇంట్లో నిద్రించి ఉదయము లేచి చూడగా ఇంటి ముందు తన ఆటో కనిపించక పోవడం తో గద్వాల్ పట్టణం లో వేతికిన దొరకక పోవడం తో తేది 04.09.2023 నాడు గద్వాల పట్టణములో పిర్యాదు ఇవ్వగా గద్వాల్ పట్టణ పోలీసులు క్రైమ్ నెం 198/2023 సెక్షన్ 379 ప్రకారం గద్వాల టౌన్ లో కేసు నమోదు చేశారు. కేసును ఛేదించేందుకు జిల్లా ఎస్పి శ్రీమతి కె.సృజన ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి అధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో ప్రత్యేక టీం ను ఏర్పాటు చేసి చేదించడం జరిగింది.

. గతం లో నమోదు అయిన కేసుల వివరాలు : నిందితుడు సయ్యద్ సమీర్ మరియు మహమ్మద్ అలీం గత సంవత్సరం కర్నూల్ టౌన్ నందు ఆటో లను దొంగతనం చేస్తూ పట్టుబడగా ఇద్దరినీ అరెస్ట్ చేసి జైల్ కు పంపినారు. మరో నిందితుడు మహమ్మద్ అలీం మార్చి -2023



సంవత్సరం లో సూర్యాపేట మరియు కొత్తకోట పోలీస్ స్టేషన్ ల పరిధి లో ఆటో లను దొంగతనం చేయగా, సూర్యాపేట పోలీస్ వారు అలీం ను అరెస్ట్ చేసి జైల్ కు పంపినారు.

.నేరము చేసే/చేసిన విధానం : నిందితుడు అయిన సయ్యద్ సమీర్ భార్య తమ్ముడు అయిన మహమ్మద్ సలీం లు మంచి స్నేహితులు, ఇద్దరు జల్సాలకు అలవాటు పడి మద్యం త్రాగడం, జూదం ఆడటం అలవాటు కలదు, ఇద్దరు పనీపాటా చేయకుండా జల్సాలకు అలవాటు పడి, వారి దగ్గర డబ్బులు లేనందున వారి అవసరాలు తీర్చుకోవడానికి చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ జీవించేవారు, వీరు ఇంటిముందు రోడ్డు ప్రక్కల ఉన్న ఆటో లను వారి దగ్గర ఉన్న తాళలను ఉపయోగించి దొంగతనం చేసి వాటికి ఉన్న రిజిస్ట్రేషన్ నెంబర్ లను తొలగించి, దొంగతనం చేసిన ఏరియా లో కాకుండా ఇతర ప్రాంతాలలో అమ్మి వచ్చిన అవసరాలు తీర్చుకునేవారు.

నేరము ను చేదించిన విధానం : నిందితులు ఇద్దరు గద్వాల లలో దొంగతనం చేసిన ఆటో ను రాయచూర్ రైల్వే స్టేషన్ పరిసరాలలో తిరుగుతూ ఆటో ను అమ్మేందుకు ప్రయత్నించగా వాటికి సరైన పత్రాలు లేకపోవడం వల్ల ఎవరు కొనకపోవడం వల్ల తిరిగి ఇట్టి ఆటో ను జడ్చర్ల కు తీసుకువెళ్దామని అనుకోని ఆటో ను నడుపుకుంటూ రాయచూర్ నుండి జడ్చర్ల కు గద్వాల మీదుగా వెళ్దామని గద్వాల పట్టణం బయట ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు పై జమ్మిచెడు వైపు నిన్న సాయంత్రము వెళ్ళు చుండగా అందాజ 04:00 గంటల సమయం లో అయిజ రింగ్ రోడ్డు దగ్గర గద్వాల టౌన్ పోలీస్ లు, సీసీ ఎస్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఆటో కు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న ఆటో ను అపి విచారించగా వారి దగ్గర ఎలాంటి కాగితాలు లేనందున తపించుకునెందుకు ప్రయత్నించడం తో పోలీస్ వారు వెంబడించి వారిని పట్టుకొని తగిన రీతిలో విచారించగా గతంలో వారు దొంగలించిన ఆటో లు విషయం బయటకు రావడంతో అట్టి ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరిగినది. స్వీయ పర్యవేక్షణలో గద్వాల్ సి.ఐ శ్రీనివాసులు, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి అధ్వర్యంలో పట్టణ ఎస్సైలు శ్రీకాంత్, కోర్ ఎస్సై రజిత, అందరూ కలిసి సాంకేతిక పరిజ్ఞానము తో ఇట్టి కేసు ను చేదించడం జరిగింది. ప్రెస్ మీట్ అనంతరం నిందితులను కోర్టు లో హాజరుపరచి రిమండ్ కు తరలించడం జరుగుతోంది. ఈ కేసును చెదించడం లో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ భగవంత్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ రంజిత్, శ్రీనివాసులు, కానిస్టేబుల్స్ ప్రసాద్, భరత్, సీసీ కెమెరా సిబ్బంది చంద్రయ్య, రామకృష్ణ, రమేష్ చారి లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా క్యాష్ రివార్డ్ తో అభినందించడం జరిగింది.

ఆశలకు ఫిక్స్ వేతనం 18 వేలు ఇవ్వాలి

నవ తెలంగాణ- మాగనూర్

ఆశాలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇచ్చేవరకు సమ్మె కొనసాగుతుంది.సిఐటియు జిల్లా కో కన్వీనర్ పుంజనూర్ అంజనేయులు డిమాండ్ ఆశలకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని ఆరవ రోజు నిరవధికసమ్మె సమ్మెలో భాగంగా అంతర్జాతీయ రహదారిపై మానవహార కార్యక్రమం కొనసాగించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోకన్వీనర్ ఆంజనేయులు సిఐటియు సీనియర్ నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశ కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని ,పారితోషికం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీనా వర్గాలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఆశా కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని దశలవారీగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఈనెల 25 నుండి నిరవధిక సమ్మెకు దిగడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం దిగి వచ్చేవరకు ఆశా కార్యకర్తలు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఆశలకు ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని సీనియార్టీ ప్రకారం చదువుకున్న వ్యక్తులకు ఏఎన్ఎం జిఎన్ఎమ్ గా ప్రమోషన్ ఇవ్వాలని మాట్లాడడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తల యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ, మాగనూరు మండలం అధ్యక్షురాలు శాంతమ్మ సుమిత్ర, సావిత్రమ్మ, అనురాధ, సుగుణ, సంతోషి, సుమంగళ, పద్మ, వెంకటమ్మ, సుభద్ర, నాగమ్మ మహాదేవమ్మా, రేణుక, కృష్ణవేణి, సత్యమ్మ, పారిజాత, అనిత, బంగారమ్మ, భీములమ్మ, 50 మంది ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

